సంచలన దినపత్రిక

# హంస కలం వార్త

PRGI :T/TG/2026/0126/4786/1242


రిపోర్టర్లు కావలెను

హైదరాబాద్ కేంద్రంగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో దిగ్విజయంగా నడుస్తున్న హంస కలం వార్త పత్రికకు జిల్లాల వారిగా స్టాపర్లు, మండలాల వారిగా రిపోర్టర్లు కావలెను (అనుభవం గల వారికి ప్రాధాన్యత)

సంప్రదించవలసిన సెల్ నెంబర్

9346255044

9966555449

హంస కలం వార్త



తెలంగాణ - ఆంధ్రప్రదేశ్,సంపుటి :01,సంచిక : 71 ,చీఫ్ ఎడిటర్ : వడ్ల మధుసూదన్ చారి,వెల రూ. 4/-, ఆదివారం 29-03-2026


## పది రోజుల పాటు ఇరాన్ ఎనర్జీ ప్లాంట్‌లపై దాడులు చేయబోం

- ఇరాన్ ఎనర్జీ ప్లాంట్‌లపై మరో పదిరోజులపాటు దాడులు నిలిపివేస్తున్నామని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించారు.



ఇరాన్ ఎనర్జీ ప్లాంట్‌లపై మరో పదిరోజులపాటు దాడులు నిలిపివేస్తున్నామని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించారు. అమెరికా, ఇరాన్ మధ్య చర్చలు కొనసాగుతున్నాయని చెప్పారు.'ఇరాన్ ప్రభుత్వం విజ్ఞప్తి మేరకు ఎనర్జీ ప్లాంట్‌పై దాడులను పదిరోజుల పాటు ఏప్రిల్ 6 రాత్రి 8 గంటల వరకు నిలిపివేస్తున్నాం. అమెరికా, ఇరాన్ మధ్య చర్చలు కొనసాగుతున్నాయి. కొన్ని మీడియా సంస్థలు మిగతా 2లో

## నేపాల్ ప్రధానిగా బాలేంద్ర షా ప్రమాణం

- అభినందనలు తెలిపిన ప్రధాని మోదీ
- పొరుగు దేశం నేపాల్‌లో నేపాల్ ప్రభుత్వం మారింది. రాష్ట్రీయ స్వతంత్ర పార్టీ అధ్యక్షుడు బాలేంద్ర షా ఆ దేశ ప్రధానిగా బాధ్యతలు చేపట్టారు.



పొరుగు దేశం నేపాల్‌లో నేపాల్ ప్రభుత్వం మారింది. రాష్ట్రీయ స్వతంత్ర పార్టీ అధ్యక్షుడు బాలేంద్ర షా ఇవాళ ఆ దేశ ప్రధానిగా బాధ్యతలు చేపట్టారు. మిగతా 2లో

## ఆరోజే పార్టీ పేరు, జెండా ఆవిష్కరణ ఉంటుంది

మహిళలు, యువతకు అవకాశం

తెలంగాణ రాజకీయాల్లో కీలక ఘట్టం ఆవిష్కృతమైంది. తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తన సొంత రాజకీయ పార్టీపై బిగ్ అప్డేట్ ఇచ్చారు. శ్రీరామనవమి వేళ ఈ కీలక ప్రటకన చేశారు. వచ్చే ఏప్రిల్ 25వ తేదీన కొత్త పార్టీ పెట్టబోతున్నట్లు అధికారిక ప్రకటన చేశారు.



తెలంగాణ రాజకీయాల్లో కీలక ఘట్టం ఆవిష్కృతమైంది. తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తన సొంత రాజకీయ పార్టీపై బిగ్ అప్డేట్ ఇచ్చారు.శ్రీరామనవమి వేళ ఈ కీలక ప్రటకన చేశారు. మిగతా 2లో

ఘనంగా జగధబిరాముడి కల్యాణం.. పట్టువస్త్రాలు సమర్పించిన

## సీఎం రేవంత్ దంపతులు

- ★ శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని భద్రాచలంలో జరిగిన సీతారాముల కళ్యాణ మహోత్సవం వైభవంగా జరిగింది.
- ★ ఈ వేడుకకు సీఎం రేవంత్ రెడ్డి సతీసమేతంగా హాజరయ్యారు.
- ★ సంప్రదాయం ప్రకారం స్వామివారికి పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు.
- ★ శ్రీరామనవమి నాడు పాలకులు స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించడం గోల్కొండ నవాబుల కాలం నుంచి వస్తున్న ఆనవాయితీ.
- ★ ఇదే సందర్భంగా ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న భద్రాద్రి ఆలయ అభివృద్ధి పనులకు ఆయన ని శంకుస్థాపన చేశారు.
- ★ ఈ సంప్రదాయాన్ని గౌరవిస్తూ సీఎం రేవంత్ రెడ్డి తన అర్ధాంగితో కలిసి స్వామివారికి వస్త్రాలు అందజేశారు.

**టీచింగ్ ఆస్పత్రులకు ఆరోగ్యశ్రీ రోగులు**


**పేదల వైద్యం కోసం రూ.4,500కోట్లు..**

**టీచింగ్ ఆస్పత్రులకు ఆరోగ్యశ్రీ రోగులు..**



శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరిoచుకుని భద్రాచలంలో జరిగిన సీతారాముల కళ్యాణ మహోత్సవం వైభవంగా జరిగింది. ఈ వేడుకకు సీఎం రేవంత్ రెడ్డి సతీసమేతంగా హాజరయ్యారు. సంప్రదాయం ప్రకారం స్వామివారికి పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. శ్రీరామనవమి నాడు పాలకులు స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించడం గోల్కొండ నవాబుల కాలం నుంచి వస్తున్న ఆనవాయితీ. ఈ సంప్రదాయాన్ని గౌరవిస్తూ సీఎం రేవంత్ రెడ్డి తన అర్ధాంగితో కలిసి స్వామివారికి వస్త్రాలు అందజేశారు. తెలంగాణ సీఎంగా బాధ్యతలు చేపట్టాక, భద్రాద్రి రాముడిపై తన భక్తిని చాటుకుంటూ ఆలయ అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నారు. మిగతా 2లో

## జర్నలిస్టులకు కనీస వేతనం, ఇండ్ల స్థలాలివ్వాలి




- కాంట్రాక్టు ఉద్యోగులకు కనీస వేతనాలు ఇవ్వాలి
- జర్నలిస్టులకు సంక్షేమ పథకాలు అమలు చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సభ్యులు కూనంనేని సాంబశివరావు కోరారు.
- సబ్సిడీతో కంప్యూటర్లు, మొబైల్ ఫోన్లు అందించాలని కోరారు. హెల్త్ కార్డులు, జీవిత బీమా, రిటైర్ జర్నలిస్టులకు పెన్షన్ స్కీమ్ అమలు చేయాలని కోరారు.

జర్నలిస్టులకు సంక్షేమ పథకాలు అమలు చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని మిగతా 2లో

## అమెరికాకు వ్యతిరేకంగా ఒక్క ముక్క కూడా మాట్లాడలేదు.

**మోదీ రాజీపడ్డారు, పార్లమెంటులో చర్చకు రావడం లేదు**

- పశ్చిమాసియాలో పరిస్థితిపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ లోక్‌సభలో చేసిన ప్రసంగంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ స్పందించారు.
- ప్రధాని తన ప్రసంగంలో ఎక్కడా కూడా అమెరికా పేరును ప్రస్తావించ లేదని, నూటికి నూరు శాతం ఆయన అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కంట్రోల్‌లో ఉన్నారని విమర్శించారు.



పశ్చిమాసియాలో పరిస్థితిపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ లోక్‌సభలో చేసిన ప్రసంగంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ స్పందించారు. ప్రధాని తన ప్రసంగంలో ఎక్కడా కూడా అమెరికా పేరును మిగతా 2లో

"అప్పుడు వేరు.. ఇప్పుడు వేరు"

## భారత్ స్థానం మారింది

**చమురు, గ్యాస్ పరిస్థితి ఇదీ**

- ఇరాన్ వార్ నేపథ్యంలో భారత్ లో ఇంధనం, చమురు కొరత పెరుగుతున్నాయి.
- పైకి ప్రభుత్వం ఎలాంటి కొరతలూ లేవని రోజూ చెప్తున్నా క్షేత్రస్థాయిలో పరిస్థితులు మాత్రం భిన్నంగా ఉంటున్నాయి.
- దీంతో వాస్తవ పరిస్థితిపై సోషల్ మీడియాలో సెటైర్లు సైతం వినిపిస్తున్నాయి.



ఇరాన్ వార్ నేపథ్యంలో భారత్ లో ఇంధనం, చమురు కొరత పెరుగుతున్నాయి. పైకి ప్రభుత్వం మిగతా 2లో

## వైఎస్ కుటుంబాన్ని కొట్టేందుకు... నాపై ఐదు సీబీఐ కేసులు పెట్టారు



- కాంగ్రెస్ పార్టీ నాకు మంత్రి పదవి ఇచ్చింది, 5 సీబీఐ కేసులు కూడా పెట్టింది: సబితా ఇంద్రారెడ్డి
- 'నేను కాంగ్రెస్‌లో ఉన్నన్ని రోజులు పార్టీకి సేవ చేసిన. పార్టీ నాకు మంత్రి పదవి ఇచ్చింది.

'నేను కాంగ్రెస్‌లో ఉన్నన్ని రోజులు పార్టీకి సేవ చేసిన. పార్టీ నాకు మంత్రి పదవి ఇచ్చింది. మిగతా 2లో

## ఆరోగ్యశ్రీలో కొత్తగా కాంగ్రెస్ చేసిందేమీ లేదు



- ఆ ప్రభుత్వం వచ్చాకే బకాయిలు పెరిగాయి
- వాయిదా తీర్మానాలు తిరస్కరణ
- కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆరోగ్యశ్రీ పథకంలో కొత్తగా చేసిందేమీ లేదని బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు విమర్శించారు.

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆరోగ్యశ్రీ పథకంలో కొత్తగా చేసిందేమీ లేదని మిగతా 2లో

బఫర్ జోన్ 50 మీటర్లు అయితే 5 కి.మీ.ల పరిధిలో

## భూసేకరణ ఎందుకు ?

- బడ్జెట్ పద్దులపై చర్చలో ప్రభుత్వాన్ని ప్రశ్నించి కేటీఆర్
- అసెంబ్లీని నడపలేక రేవంత్ రెడ్డి ప్రభుత్వం క్రీడాపోటీల ఎత్తుగడ వేసింది
- శ్రీరామనవమి సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం గొల్లపల్లిలోని హనుమాన్ ఆలయంలో (మూడు గుడులు) నిర్వహించిన సీతారామచంద్రస్వామి కల్యాణ వేడుకల్లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొన్నారు.
- రాములోరి కల్యాణోత్సవాలకు హాజరైన సందర్భంగా కేటీఆర్‌కు ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు.
- మూసీ అభివృద్ధి ప్రాజెక్టు డీపీఆర్ సిద్ధంగా ఉంటే శాసనసభ ముందు ఉంచాలని బీఆర్ఎస్ సభ్యుడు కేటీఆర్ డిమాండ్ చేశారు.
- శ్రీరామనవమి సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం గొల్లపల్లిలోని హనుమాన్ ఆలయంలో (మూడు గుడులు) నిర్వహించిన సీతారామచంద్రస్వామి కల్యాణ వేడుకల్లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.రాములోరి కల్యాణోత్సవాలకు హాజరైన సందర్భంగా కేటీఆర్‌కు ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు.

**గొల్లపల్లిలో రాములోరి కల్యాణానికి హాజరైన కేటీఆర్**

**మంత్రుల ఇళ్లను వదిలేసి పేదల ఇళ్లు కూల్చుతున్నారు**



వ ం గా సీ అభివృద్ధి ప్రాజెక్టు డీపీఆర్ సిద్ధంగా ఉంటే శాసనసభ ముందు ఉంచాలని బీఆర్ఎస్ సభ్యుడు కేటీఆర్ డిమాండ్ చేశారు. బడ్జెట్ పద్దులపై అర్ధరాత్రి శాసనసభలో నిర్వహించిన చర్చలో ఆయన మాట్లాడారు. ప్రాజెక్టు డీపీఆర్ ఉందని మంత్రి శ్రీధర్‌బాబు పేర్కొనడంపై ఆయన అనుమానం వ్యక్తం చేశారు. ప్రాజెక్టు వ్యయం రూ.1.5 లక్షల కోట్లు ఉంటుందని సీఎం రేవంత్‌రెడ్డి గతంలో ప్రకటించగా, తొలి విడత ప్రాజెక్టు వ్యయం రూ.6-7వేల కోట్లుగా మంత్రి శ్రీధర్‌బాబు మిగతా 2లో

## 'నా భర్త కుంజ రాము ఆశయాలే నా పయనం'



- తన భర్త కుంజ రాము ఆశయాలే నా పయనం అని మంత్రి సీతక్క అన్నారు.
- శుక్రవారం కొత్తగూడ మండలంలోని మోకాళ్లపల్లి గ్రామంలో కుంజ రాము 22వ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు.
- మంత్రి సీతక్క తన భర్త, ఉద్యమ సహచరుడు కుంజ రాముకు కుమారుడు సూర్య, కుటుంబ సభ్యులతో కలిసి స్థూపం వద్ద పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు.

తన భర్త కుంజ రాము ఆశయాలే నా పయనం అని మంత్రి సీతక్క అన్నారు. శుక్రవారం కొత్తగూడ మండలంలోని మిగతా 2లో

## పది రోజుల పాటు ఇరాన్ ఎనర్జీ ప్లాంట్‌లపై దాడులు చేయబోం

తప్పుడు ప్రచారం చేస్తున్నా.. నిజానికి పరిస్థితి బాగానే ఉంది' అని ట్రూత్ సోషల్‌లో ట్రంప్ పోస్ట్ చేశారు. ఇరాన్ చమురు మౌలికసదుపాయాలపై దాడులకు అయిదు రోజులు విరామం ఇస్తున్నట్టు ట్రంప్ మొదట సోమవారం(మార్చి 23) ప్రకటించారు. అమెరికా, ఇరాన్ మధ్య చర్చలు జరుగుతున్నాయని తెలిపారు. ఇప్పుడు ఈ విరామాన్ని పొడిగిస్తున్నట్టు తెలిపారు. ట్రంప్ తాజా ప్రకటనపై ఇరాన్ ఇంకా స్పందించలేదు. ఇరాన్‌తో చర్చలుచాలా బాగా జరుగుతున్నాయని, ఎనిమిది ఓడల గురించి తాము మాట్లాడుకున్నామని 'ఫాక్స్ న్యూస్'తో ట్రంప్ తెలిపారు. అంతకుముందు చర్చల సమయంలో ఇరాన్ తనకు గిఫ్ట్ ఇచ్చిందని, హోర్ముజ్ జలసంధి మీదుగా కొన్ని ఆయిల్ ట్యాంకర్లు వెళ్లేందుకు అనుమతి ఇచ్చిందని వైట్ హౌస్ సమావేశంలో ట్రంప్ అన్నారు. అప్పుడు ఈ విషయాన్ని ఇరాన్ ఖండించింది. పది రోజుల పాటు దాడులు ఆపుతామని ట్రంప్ చెప్పినప్పటికీ భూతల దాడులు ఆపుతున్నారని భావించలేమని గతంలో ఇరాన్‌లో అమెరికా రాయబారిగా పనిచేసిన రాబర్ట్ మలీ 'బీబీసీ'తో అన్నారు. బైడెన్ అధ్యక్షుడిగా ఉన్నప్పుడు రాబర్ట్ ఇరాన్‌లో అమెరికా ప్రత్యేక రాయబారిగా పనిచేశారు. ఇరాన్‌పై ట్రంప్ ఎప్పుడైనా సైనికచర్యకు దిగే అవకాశం ఉందన్నారు. "చర్చలు బాగా జరుగుతున్నాయి" అని ట్రంప్ చెప్పినప్పటికీ అసలు చర్చలు జరుగుతున్నాయా లేదా అనేదానిపై స్పష్టత లేదని రాబర్ట్ అన్నారు. ఈ వారంలో పెంటగాన్ మధ్యప్రాచ్యంలో మరిన్ని బలగాలను మోహరించిందని, అదే సమయంలో 15 పాయింట్ల శాంతి ప్రణాళిక ఇచ్చామని అమెరికా చెబుతోందని ఆయన అన్నారు. అమెరికా, ఇరాన్ మధ్య భారీ ఒప్పందం ఉండబోదని, ఇక చాలు అని ట్రంప్ అనుకున్నప్పుడు ఇది ముగుస్తుందని అభిప్రాయపడ్డారు. అమెరికా ఆర్థికంగా, రాజకీయంగా నష్టపోతోందని రాబర్ట్ మలీ హెచ్చరించారు. కాగా రెండోసారి అమెరికా అధ్యక్షునిగా బాధ్యతలు చేపట్టినప్పటినుంచి ట్రంప్‌కు ప్రజాదరణ క్రమంగా తగ్గుతూ వస్తోందని అంతర్జాతీయ అంశాల నిపుణులు అంటున్నారు. 'ఇరాన్ యుద్ధం మొదలై మూడువారాలు దాటింది. గ్యాస్, పెట్రోల్ ధరలు పెరుగుతున్నాయి. ట్రంప్ ఆర్థిక వ్యవహారాలపై ప్రజామోదం 29శాతానికి పడిపోయింది. యుద్ధం మొదలయిన ఫిబ్రవరి 28నాటికి కేవలం 42శాతం ప్రజలకు అధ్యక్షుడిపై సదభిప్రాయం ఉంది. ఇది ఈ వారంలో 40శాతానికి పడిపోయింది. ట్రంప్ ప్రకటన తర్వాత అంతర్జాతీయంగా చమురు ధరలు కాస్త తగ్గాయి' అని బీబీసీ నార్త్ అమెరికా కరస్పాండెంట్ ఆంథోనీ జర్చర్ చెప్పారు.

## నేపాల్ ప్రధానిగా బాలేంద్ర షా ప్రమాణం

మార్చి 5న జరిగిన ప్రతినిధుల సభ ఎన్నికల్లో ఆయన పార్టీ 182 స్థానాలను గెలుచుకుని అతిపెద్ద రాజకీయ శక్తిగా అవతరించిన విషయం తెలిసిందే. ఈ మేరకు రాష్ట్రపతి భవన్ 'శీతల్ నివాస్'లో జరిగిన ఈ కార్యక్రమంలో దేశ అధ్యక్షుడు రాంచంద్ర పౌడెల్ బాలేంద్ర షాతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ వేడుకలో రాజకీయ హంగులతో పాటు సంప్రదాయం ఉట్టిపడింది. 108 మంది బటుల శంఖనాదాలు, స్వస్తి వాచనాలు, 16 మంది బౌద్ధ భిక్షువుల అష్టమంగళ ప్రార్థనల మధ్య ఈ క్రతువు సాగింది. బాలేంద్ర షా తనదైన శైలిలో నల్లటి దుస్తులు, డార్క్ సన్ గ్లాసెస్ ధరించి ప్రమాణ స్వీకారానికి హాజరై అందరి దృష్టిని ఆకర్షించారు. బాలేంద్ర షా ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే భారత ప్రధాని నరేంద్ర మోదీ సోషల్ మీడియా వేదికగా ప్లాట్‌ఫామ్ 'ఆ' వేదికగా అభినందనలు తెలిపారు. 'నేపాల్ ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన బాలేంద్ర షాకు హృదయపూర్వక అభినందనలు. భారత్-నేపాల్ మధ్య ఉన్న పురాతన స్నేహ సంబంధాలను, సహకారాన్ని మరింత ఉన్నత శిఖరాలకు తీసుకెళ్లేందుకు మీతో కలిసి పనిచేయడానికి ఎదురుచూస్తున్నా' అంటూ ప్రధాని నరేంద్ర మోదీ ట్వీట్ చేశారు.

## జర్నలిస్టులకు కనీస వేతనం, ఇండ్ల స్థలాలివ్వాలి

సభ్యులు కూనంనేని సాంబశివరావు కోరారు. జీఓ అవర్‌లో జర్నలిస్టుల సమస్యలపై ఆయన మాట్లాడారు. సబ్సిడీతో కంప్యూటర్లు, మొబైల్ ఫోన్లు అందించాలని కోరారు. హెల్త్ కార్డులు, జీవిత బీమా, రిటైర్ జర్నలిస్టులకు పెన్షన్ స్కీమ్ అమలు చేయాలని కోరారు. కనీస వేతనాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇండ్ల స్థలాలు కేటాయించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సూచించారు. చిన్న పత్రికలకు యాడ్స్ ఇవ్వడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. గత 20 ఏళ్లుగా కస్తూర్బాగాంధీ బాలిక విద్యాలయాలు, అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలల్లో సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులకు నామమాత్రపు వేతనాలతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు శ్రమ దోపిడికి పాల్పడుతున్నాయని సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఆరోపించారు. కాంట్రాక్టు ఉద్యోగులకు కనీస వేతనాలు ఇవ్వాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం ఇందిరాపార్కు వద్ద తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్, కేజీబీవీ, యుఆర్ఎస్ సర్వశిక్ష అభియాన్ ఉద్యోగులు, సిబ్బంది సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఛలో అసెంబ్లీ కార్యక్రమంలో భాగంగా మహాధర్నా చేపట్టారు. ఈ ధర్నాకు ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, మాజీ ఎమ్మెల్సీ ప్రొ.డాక్టర్, కె. నాగేశ్వర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ కాంట్రాక్టు ఉద్యోగుల సమస్యలు పరిష్కరించే విధంగా శాసన సభలో తనవంతు పోరాటం చేస్తానని ఆయన తెలిపారు. మాజీ ఎమ్మెల్సీ ప్రొ.కె.నాగేశ్వర్ మాట్లాడుతూ కేజీబీవీలలో అనాథలు, పాక్షిక అనాథ బాలికలకు నాణ్యమైన విద్యను అందిస్తూ అద్భుతమైన ఫలితాలు సాధిస్తున్నారని, వీధి బాలలు పునరావాసానికి అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలలు విశేషంగా కృషి చేస్తున్నాయని పేర్కొన్నారు. విద్యా గణాంకాల సేకరణ, ప్రాథమిక పాఠశాలలకు అకడమిక్ సహకారం అందించడానికి సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులు కృషి చేస్తున్నారని, వీరందరికి కనీస వేతనాలు అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. జాతీయ మహిళా ఉపాధ్యాయ నాయకురాలు ఎం.సంయుక్త మాట్లాడుతూ సెలవుల విషయంలో రెగ్యులర్, కాంట్రాక్ట్, వివక్ష చూపడం సమంజసం కాదన్నారు.

## వైఎస్ కుటుంబాన్ని కొట్టేందుకు... నాపై ఐదు సీబీఐ కేసులు పెట్టారు

సోనియా గాంధీకి, ఆ రోజు సీఎంగా ఉన్న వైఎస్ రాజశేఖర రెడ్డి, రోశయ్య, కిరణ్‌కి .. మొన్న మంత్రిపదవి ఇచ్చిన కేసీఆర్‌కు థ్యాంక్స్. పార్టీ మంచి చేసిందని చెప్పుకున్నప్పుడు పార్టీ చేసిన నష్టం కూడా చెప్పుకుంటాం. రాజశేఖర రెడ్డి కుటుంబాన్ని కొట్టడానికి నాపై ఐదు సీబీఐ కేసులు పెట్టలేదా? అసెంబ్లీలో సీఎం రేవంత్ నాపై మాట్లాడే వరకు నేను కాంగ్రెస్ గురించి మాట్లాడలేదు. ఇప్పుడు ఆవేదనతోనే మాట్లాడుతున్న. నిజాయితీగా ఉన్నందుకే కేసులను ధైర్యంగా ఎదుర్కొంటున్నం'అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ సభ్యులు పి.సబితా ఇంద్రారెడ్డి అన్నారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ బడ్జెట్ పద్దులపై శాసనసభలో గురువారం రాత్రి జరిగిన చర్చలో మంత్రి సీతక్క చేసిన విమర్శలకు స్పందిస్తూ సబిత పైవిధంగా స్పందించారు. 'ఉరిమి ఉరిమి మంగళం మీద పడ్డట్టు మంత్రి సీతక్క మొన్న నా మీద పడ్డారు. ఇప్పుడు సునీతా రెడ్డిపై పడ్డారు. నేను తనకు పోటీ కాదు. తను కాంగ్రెస్‌లో.. నేను బీఆర్ఎస్‌లో ఉన్నాం. మొన్న హరీశ్‌రావు మాట్లాడుతున్నప్పుడు.. నేను అయ్యో అన్నందుకే నన్ను దొరసాని అన్నారు. కేసీఆర్ కుటుంబాన్ని, సబితమ్మను తిడితే సీఎం సంతోషపడతారేమో'అని సబిత ఘాటుగా విమర్శించారు. తెలంగాణ రాష్ట్ర మంత్రి సీతక్కపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి శాసనసభలో తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. తనకు కాంగ్రెస్ పార్టీ చేసిన మంచితో పాటు చెడును కూడా చెబుతానని అన్నారు. తాను కాంగ్రెస్ పార్టీకి ఎంతో సేవ చేశానని, ఆ పార్టీ తనకు మంత్రి పదవి ఇచ్చిందని, అలాగే 5 సీబీఐ కేసులు కూడా పెట్టిందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. సీతక్క.. కేసీఆర్ కుటుంబాన్ని, తనను పదేపదే తిడుతున్నారని ఆరోపించారు. అలా చేస్తే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంతోషపడతారేమో... అందుకే తమను లక్ష్యంగా చేసుకున్నట్లుగా ఉందని విమర్శించారు. సీతక్క కాంగ్రెస్ పార్టీలోనే పుట్టి పెరిగినట్లు మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు.

## 'నా భర్త కుంజ రాము ఆశయాలే నా పయనం'

మోకాళ్లపల్లి గ్రామంలో కుంజ రాము 22వ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. మంత్రి సీతక్క తన భర్త, ఉద్యమ సహచరుడు కుంజ రాముకు కుమారుడు సూర్య, కుటుంబ సభ్యులతో కలిసి స్థూపం వద్ద పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ.. కుంజ రాము నా భర్త మాత్రమే కాదు. నా పోరాటానికి మార్గదర్శి. ఆదివాసీ హక్కుల కోసం ఆయన చేసిన త్యాగం మాటల్లో చెప్పలేనిది. అడవుల్లో గిరిజనుల బాధలు చూసి ఆయన నిశ్శబ్దంగా ఉండలేదు. వారి కోసం తన జీవితాన్నే అంకితం చేశారని భావోద్వేగానికి లోనయ్యారు. జల్-జంగిల్-జమీన్ హక్కులు ఆదివాసీలకే చెందాలనే నమ్మకంతో 'మావ నాటే మావ రాజ్' అన్న నినాదం ఆయన గుండె చప్పుడు. అదే ఆశయంతో నేను కూడా ప్రజల మధ్య పని చేస్తున్నాను అని కుంజ రాము లాంటి నాయకులు భౌతికంగా దూరమైన, వారి ఆలోచనలు ఎప్పటికీ చావవు. ఆయన చూపిన మార్గంలో నడవడం, ఆదివాసీ హక్కులు కాపాడడం మన అందరి బాధ్యత అని పిలుపునిచ్చారు. అనంతరం అస్నాల శ్రీనివాస్ రచించిన "అడవి దివిటీలు-సీతక్క కుంజ రామన్న" పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ పుస్తకం కుంజ రాము పోరాట గాథను భవిష్యత్తు తరాలకు చేరుస్తుందని ఆమె అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని కుంజ రాముకు ఘన నివాళు లర్పించారు.

## ఆరోగ్యశ్రీలో కొత్తగా కాంగ్రెస్ చేసిందేమీ లేదు

బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు విమర్శించారు. ఈ పథకంపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రసంగం సభను తప్పుదోవ పట్టించేలా ఉందన్నారు. గురువారం శాసనసభ లాబీలో ఆయన మీడియాతో మాట్లాడారు. 2014 జూన్ 2వ తేదీన బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో వచ్చే నాటికి ఆరోగ్యశ్రీ పథకానికి నెలకు రూ.32 కోట్లు ఖర్చు అవుతుండగా, 2023 నాటికి రూ.68 కోట్లకు చేరిందని చెప్పారు. ప్రస్తుతం నెలకు రూ.89 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు ప్రభుత్వం చెప్తోందని, దీన్నిబట్టి చూస్తే ఆరోగ్యశ్రీపై చేస్తున్న ఖర్చులో సహజ పెరుగుదల మాత్రమే ఉందని, కొత్తగా ప్రభుత్వం ఖర్చు చేస్తుందేమీ లేదని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాతే ఆసుపత్రులకు బకాయిలు పెరిగాయన్నారు. ఆస్పత్రుల నిర్మాణం, సీఎంఆర్ఎఫ్ విషయంలో వాస్తవాలు వివరించేందుకు తమకు సభలో అనుమతి ఇవ్వడం లేదని హరీశ్‌రావు అన్నారు. రాష్ట్ర శాసనసభ సమావేశాల్లో భాగంగా ప్రతిపక్ష పార్టీలు ఇచ్చిన పలు వాయిదా తీర్మానాలను స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ తిరస్కరించారు. వెనుకబడిన తరగతుల సంక్షేమానికి ప్రతి వార్షిక బడ్జెట్‌లోలో రూ.20 వేల కోట్లు ఖర్చు పెడతామంటూ కాంగ్రెస్ ఇచ్చిన హామీపై చర్చించాలని కోరుతూ బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తలసాని శ్రీనివాస్‌యాదవ్ వాయిదా తీర్మానం ఇచ్చారు. రాష్ట్రంలో యువత డ్రగ్స్ బారిన పడటంపై చర్చించాలంటూ బీజేపీ ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్‌రావు వాయిదా తీర్మానం ఇచ్చారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, హెల్త్ స్కీమ్, జవహర్‌లాల్ హౌసింగ్ సొసైటీ తదితర అంశాలపై సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు వా యిదా తీర్మానం ఇచ్చారు. వీటన్నిటినీ స్పీకర్ తిరస్కరించారు. ఈ మేరకు సభలో ప్రకటన చేశారు.

## ఘనంగా జగధబిరాముడి కల్యాణం.. పట్టువస్త్రాలు సమర్పించిన సీఎం రేవంత్ దంపతులు

భద్రాచలం ఆలయాన్ని మూడు దశల్లో విస్తరించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకోసం మొత్తం రూ.586 కోట్లతో ప్రణాళికలు సిద్ధం చేశారు. ఇందులో భాగంగా తొలి దశలో రూ.351 కోట్లతో చేపట్టనున్న పనులకు ముఖ్యమంత్రి శ్రీరామనవమి రోజునే భూమిపూజ చేసి శ్రీకారం చుట్టారు. భద్రాద్రిలో శ్రీ సీతారాముల వారి కల్యాణోత్సవం కన్నుల పండువగా, అంగరంగ వైభవంగా జరుగుతోంది. వేదమంత్రోచ్చారణ నడుమ సాగుతోన్న రాములోరి కల్యాణోత్సవాన్ని వీక్షించేందుకు వేలాదిమంది భక్తులు తరలివచ్చారు. తెలుగు రాష్ట్రాలకు చెందిన భక్తులు భారీగా హాజరయ్యారు. ఆద్యంతం శ్రీరామ నామంతో భద్రగిరి మారుమ్రోగుతోంది. మిథిలా స్టేడియం వైకుంఠాన్ని తలపించగా.... ప్రత్యేకంగా అలంకరించిన శిల్పకళా శోభితమైన కళ్యాణ మండపంలో నిర్వహించిన రామయ్య కళ్యాణం చూసి భక్తులు భక్తి పారవస్యంతో పులకించిపోయారు. కాగా.. సీఎం రేవంత్ రెడ్డి సతీసమేతంగా భద్రాద్రికి విచ్చేశారు. స్వామివారికి ప్రభుత్వం తరపున పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ దంపతులు, దేవాదాయశాఖ మంత్రి కొండాసురేఖ సీఎం వెంట వచ్చారు. అనంతరం మండపంలోని భక్తులకు దేవస్థానం పండితులు కల్యాణ ప్రాసస్త్యం ను వివరించారు. తొలుత భద్రాచలంలో రూ.351 కోట్ల అభివృద్ధిపనులకు సీఎం, మంత్రులు శంకుస్థాపన చేశారు. భద్రాద్రి రామాలయాన్ని ప్రముఖ ఆధ్యాత్మిక క్షేత్రంగా తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ముందుగా విశ్వక్సేన పూజ, పుణ్యాహవచనం నిర్వహించి రామయ్యకు అభిముఖంగా సీతమ్మ వారిని ఆసీనులను చేశారు. ప్రవరణ, మోక్షబంధనం, యజ్ఞోపవీతం, వర పూజ, స్వామి వారికి ప్రత్యేక అలంకారాలు నిర్వహించి మధుపర్కాలు సమర్పించారు. ఈ సందర్భంగా భక్తరామదాసు చేయించిన పచ్చల పతకం వరుడైన రామయ్యకు, చింతాకు పతకం వధువు సీతమ్మకు, శ్రీరామమాడను లక్ష్మణ స్వామికి అలంకరింపజేశారు. సరిగ్గా 12 గంటలకు భక్తుల జయ జయ ధ్వానాల మధ్య అభిజిత్ లగ్నంలో వధూవరుల శిరస్సుపై జీలకర్ర బెల్లం ఉంచారు. ఎన్ని అడ్డంకులు ఎదురైనప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్య రంగానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి పునరుద్ఘాటించారు. గతంలో జరిగిన తప్పులను సరిదిద్దుకుంటూనే, నిరుపేదలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడానికి, అవసరమైతే మరిన్ని నిధులను సమకూర్చుతామని స్పష్టం చేశారు. ప్రజా ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత పేదల వైద్యానికి ఎక్కడా నిధుల కొరత లేకుండా ఇప్పటివరకు అత్యధికంగా నిధులు వెచ్చించినట్లు వివరించారు. ఈ సందర్భంగా ప్రజా ప్రభుత్వం గడిచిన 27 నెలల కాలంలో రాజీవ్ ఆరోగ్యశ్రీ, సీఎంఆర్ఎఫ్, ఎల్ఓసీ రూపంలో అందించిన ఆర్థిక సహాయానికి సంబంధించిన గణాంకాలను శాసన సభలో ప్రశ్నోత్తరాల సమయంలో వివరించారు. 'రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, రాజకీయ సర్వే లెక్కల ప్రకారం తెలంగాణలోని 1.15 కోటి కుటుంబాలకు ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని అమలు చేయబోతున్నాం. పేదలకు జీవిత బీమాను అందించి పేదల్లో ధీమా కల్పించాలన్న లక్ష్యంతోనే ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెడుతున్నాం' అని తెలిపారు. ఆరోగ్య శ్రీ పై తప్పుడు ప్రచారం చేస్తున్నారని, సరైంది కాదని, ఎట్టి పరిస్థితుల్లోనూ విద్య, వైద్య రంగాల బడ్జెట్ లో కోత పెట్టబోమని ఆయన తేల్చి చెప్పారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 27 నెలలో పేదల వైద్యం కోసం రూ.4,500 కోట్లు చేశామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) కింద రూ.2046 కోట్లు, రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద రూ.2,400 కోట్లు మొత్తంగా రూ.4,500 కోట్లు పేదల వైద్యం కోసం ఖర్చు చేశామని చెప్పారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత 2014 నుంచి 6వ డిసెంబర్ 2023 వరకు గత ప్రభుత్వం రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద ప్రతి నెలా సగటున రూ.52 కోట్లు ఖర్చు పెట్టిందని, ఇప్పుడు ప్రజా ప్రభుత్వం సగటున ప్రతి నెలా రూ.89 కోట్లు ఖర్చు పెడుతోందని తెలిపారు. గత ప్రభుత్వం బకాయిల భారాన్ని మాపై పెట్టిందని, గత ప్రభుత్వం నుంచి రాజీవ్ ఆరోగ్యశ్రీలో వారసత్వంగా వచ్చిన భారం రూ.600.27 కోట్లు ఉందని, అందులో ప్రభుత్వ ఆసుపత్రులకు రూ.240.11 కోట్లు, ప్రైవేటు ఆసుపత్రులకు రూ.360.16 కోట్ల బకాయిలు ఉందని గుర్తు చేశారు. ఆ భారాన్ని మోస్తూనే.. రాజీవ్ ఆరోగ్యశ్రీ రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచామని చెప్పారు. ప్రజా ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత నుంచి ఈ రోజు వరకు రూ.2,408.51 కోట్ల ఆరోగ్యశ్రీ నిధులను చెల్లించామని, ఇందులో ప్రభుత్వ ఆసుపత్రులకు రూ.927.99 కోట్లు, ప్రైవేట్ ఆసుపత్రులకు రూ. 1,480.52 కోట్లు చెల్లించామని, నెలకు ప్రభుత్వ ఆసుపత్రులకు రూ.34 కోట్లు, ప్రైవేటు ఆసుపత్రులకు రూ.54 కోట్లు అందించామని తెలిపారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద మొత్తం రూ. 725.75 కోట్ల బకాయిలు ఉంటే, అందులో గత ప్రభుత్వం బకాయిలు పెట్టిన మొత్తం రూ.600 కోట్లు, గడిచిన 27 నెలల కాలంలో ఈ ప్రభుత్వ బకాయిలు కేవలం రూ.100 కోట్లు మాత్రమే ఉందని, ఇందులోనూ ప్రభుత్వ ఆసుపత్రులకే ఎక్కువగా రూ.496.31 కోట్లు బకాయిలు ఉంటే, ప్రైవేటు ఆసుపత్రులకు రూ.231.44 కోట్లు ఉందని వివరించారు. రోగులు ఎక్కువగా వెళ్తున్న ఆస్పత్రుల్లో స్పెషలిస్టు డాక్టర్లు లేరని, స్పెషలిస్టుల ఉన్న టీచింగ్ ఆస్పత్రులకు రోగులు వెళ్లడం లేదని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద పేదలు వైద్యం కోసం టీచింగ్ హాస్పిటల్స్‌కు పంపిస్తే తద్వారా అక్కడున్న నిపుణులైన వైద్యులతో చికిత్స అందించడానికి అవకాశాలతోపాటు వైద్య విద్యార్థులకు వృత్తిరీత్యా ఎంతో అనుభవం వస్తుందని, చికిత్స అందించే అనుభవం కలిగిన వైద్యులకు ప్రోత్సాహకాలు కూడా ఇవ్వాలని ప్రభుత్వం ఆలోచన చేస్తోందన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ ఇవ్వకపోవడం వల్ల చికిత్స అందడం లేదన్న వాదన వాస్తవం కాదన్నారు. సీఎంఆర్ఎఫ్ గతంలో ఎలా దుర్వినియోగ మైందో అందరికీ తెలిసిందేనని, అందుకని మరింత పారదర్శకంగా ప్రజాప్రతినిధులకు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేయడానికి వీలు కల్పించామని చెప్పారు. విద్య పరంగా నర్సరీ నుంచి పై స్థాయి వరకు, వైద్యం పరంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి స్పెషాలిటీ హాస్పిటల్స్ వరకు ఒక ప్రత్యేక ప్రణాళికతో ముందుకు వెళుతున్నామని, మంచి రోల్ మాడల్‌గా రాష్ట్రాన్ని తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో ముందుకెళుతున్నామని సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. నిమ్స్, సనత్‌నగర్, అల్వాల్, ఎల్బీనగర్, వరంగల్ టిమ్స్ వంటి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులతో పాటు 3 వేల కోట్లతో కొత్తగా నిర్మిస్తున్న ఉస్మానియా ఆసుపత్రితో కలిపి రాష్ట్రంలో కొత్తగా 10 వేల పడకల సామర్థ్యంతో అత్యాధునికంగా వైద్యం అందించేలా తీర్చిదిద్దుతున్నామని, వీటికి సంబంధించిన పనులు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు.

## బఫర్ జోన్ 50 మీటర్లు అయితే 5 కి.మీ.ల పరిధిలో భూసేకరణ ఎందుకు ?

ఎలా పేర్కొంటారని ప్రశ్నించారు. ప్రాజెక్టు వ్యయం రూ.లక్షన్నర కోట్లు అని సీఎం నాలుగుసార్లు ప్రకటించారని, మంత్రి శ్రీధర్‌బాబు డీపీఆర్‌ను సభలో పెట్టకుండా దాచిపెడుతున్నారని ఆరోపించారు. డీపీఆర్ విలువ రూ.50 వేల కోట్లు ఉంటుందని అనుమానం వ్యక్తం చేశారు. మూసీ బఫర్ జోన్ 50 మీటర్లు అని చెప్పి 5 కిలోమీటర్ల అవతల వరకు భూముల సేకరణకు ఎందుకు నోటీసులు ఇస్తున్నారు అని నిలదీశారు. చట్టం అంటే పేదలకు భూతం..పెద్దలకు వరం అన్న రీతిలో ప్రభుత్వం వ్యవహరిస్తోందని ..బఫర్ జోన్‌లో ఉన్న మంత్రుల ఇళ్లను వదిలేసి పేదల ఇళ్లను కూల్చుతా అంటోందని ఆరోపించారు. శంషాబాద్ విమానాశ్రయానికి మెట్రో రైలు ప్రాజెక్టును రద్దు చేసి నిర్మాణ సంస్థ ఎల్‌అండ్‌టీ సీఎఫ్‌ఓను అరెస్టు చేస్తామని బెదిరించారని తప్పుబట్టారు. ఎల్‌అండ్‌టీ పైన, ఆ సంస్థ కట్టిన మేడిగడ్డ బరాజ్‌పైన కక్ష గట్టారని విమర్శించారు. ఎల్‌అండ్‌టీకి లీజు మీద ఇచ్చిన 280 ఎకరాల స్థలంపై కొందరు పెద్దలు కన్నేసి ఈ పనులు చేశారని ఆరోపించారు. ఫార్మా సిటీకి బీఆర్ఎస్ ప్రభుత్వం 14 వేల ఎకరాలను మాత్రమే సేకరించగా, ఫ్యూచర్ సిటీ ప్రాజెక్టును 30 వేల ఎకరాల్లో నిర్మిస్తున్నట్టు మంత్రి శ్రీధర్ ప్రకటించడాన్ని కేటీఆర్ ప్రస్తావించారు. మిగిలిన 16 వేల ఎకరాలు ఎక్కడి నుంచి వస్తున్నాయని ప్రశ్నించారు. కేటీఆర్ ఆరోపణలను మంత్రి శ్రీధర్‌బాబు తోసిపుచ్చారు. మూసీ ప్రాజెక్టు డీపీఆర్‌ను సిద్ధం చేసి ఏసియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్ వెట్టింగ్ కోసం సమర్పించామని, వెట్టింగ్ పూర్తయిన వెంటనే ఆన్‌లైన్‌లో బహిరంగపరుస్తామన్నారు. పద్దులపై చర్చిస్తుంటే ఆటల పోటీలా? అత్యంత కీలకమైన పద్దులపై అసెంబ్లీలోచర్చలు జరుగుతున్న తరుణంలో ఎమ్మెల్యేలకు ఆటల పోటీలు నిర్వహించాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని కేటీఆర్ తప్పుబట్టారు. అసెంబ్లీ లాబీల్లో విలేకరులతో ఆయన మాటాడారు. ఈ విషయాన్ని మంత్రి శ్రీధర్ బాబు దృష్టికి తీసుకెళ్లగా ఆయన వద్ద ఎలాంటి సమాధానం లేదని ఎద్దేవా చేశారు. ప్రభుత్వం సభను నడపలేక క్రీడా పోటీల ఎత్తుగడ వేసిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. అసెంబ్లీ లాబీల్లో ఆయన పిచ్చాపాటిగా మాట్లాడుతూ, సభలో కీలకమైన అంశాలపై చర్చను పక్కన పెట్టేందుకు ప్రభుత్వం ఆటల పోటీలకు తెరతీస్తోందని విమర్శించారు. ఇరిగేషన్ వంటి కీలక పద్దులపై చర్చలు కొనసాగుతుండగా ఆటల పోటీలు ఎందుకని ప్రశ్నించారు. ఇదే అంశాన్ని తాను అసెంబ్లీ వ్యవహారాల మంత్రి శ్రీధర్ బాబు దృష్టికి తీసుకువెళ్లానని, కానీ ఆయన వద్ద సమాధానం లేదని అన్నారు. ప్రభుత్వం ప్రజాసమస్యలపై బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. కీలకమైన అంశాలపై చర్చలు జరగాల్సిన సమయంలో ప్రజాప్రతినిధులు మైదానాలలో ఆటలు ఆడుతుంటే ప్రజలు ఏమనుకుంటారని ప్రశ్నించారు. ఈ నెల 28, 29 తేదీల్లో ప్రభుత్వం క్రీడాపోటీలను నిర్వహించాలని నిర్ణయించిందని, కీలక అంశాలపై చర్చ సమయంలో ఇది సరికాదని అభిప్రాయపడ్డారు. అసెంబ్లీ సమావేశాలను ఆటలపోటీల వంటి కార్యక్రమాల పేరుతో వృథా చేయడమేమిటని ఆవేదన వ్యక్తం చేశారు. పద్దులపై చర్చకు సమయం కేటాయించకుండా సభా సమయాన్ని క్రీడలకు కేటాయించడం అనుమానాలకు తావిస్తోందని పేర్కొన్నారు. ప్రతిపక్షాల ప్రశ్నలకు సమాధానాలు చెప్పలేక క్రీడాపోటీలు నిర్వహిస్తున్నారని ఎద్దేవా చేశారు. సీట్ల పెంపు వల్ల కార్యకర్తలు కూడా నాయకులుగా ఎదిగే అవకాశం వస్తుంది. ఉత్సాహం, పటిమ ఉన్న వారికి ప్రోత్సాహం ఇస్తాం. జగన్ 2.0లో పార్టీ కార్యకర్తలకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తాం. పూర్తి స్థాయిలో యుద్ధం జరగకముందే దాని పేరు చెప్పి ధరలు దారుణంగా పెంచారు. వంట నూనె లీటరు రూ.40 పెరిగింది. పప్పులు కేజీకి రూ.15 నుంచి రూ.20 వరకు పెరిగాయి. ఉచిత గ్యాస్‌కు దిక్కులేదు. మరోవైపు గ్యాస్ సిలిండర్లు ఇప్పటికే బ్లాక్‌లో అమ్ముతున్నారు. సిలిండర్ రూ.2 వేలు, రూ.3 వేలకు అమ్ముతున్నారు. పరిస్థితి ఇలా ఉంటే ఈ పెద్దమనిషి కిరోసిన్ ఇస్తానంటున్నాడు. లీటరు కిరోసిన్ ఇస్తాడంట. పండగ చేసుకోమంటున్నాడు. అసలు కిరోసిన్ స్టవ్‌లు ఎక్కడున్నాయి? చివరకు గుడ్ల ధర కూడా పడిపోయింది. మొక్కజొన్న కనీస మద్దతు ధర (ఎమ్మెస్పీ) రూ.2,400 అయితే రూ.1,400కు కూడా అడిగే వాడు లేడు. కోకో, అరటి, శనగ, టమాటా.. ఇలా ఏ పంటకూ గిట్టుబాటు ధర లేదు. రైతుల పరిస్థితి అగమ్యగోచరం. చంద్రబాబు క్రెడిట్ చోరీ కాకుండా, ఏకంగా క్రెడిట్ దోపిడీ చేస్తున్నారని.. ఆ దిశలోనే ఆర్సెలార్ మిట్టల్ స్టీల్ కంపెనీ తామే తెచ్చినట్లు బిల్డప్ ఇస్తూ ఆర్భాటంగా ప్రచారం చేసుకున్నారని వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మండిపడ్డారు. నిజానికి 2022లో తన దావోస్ పర్యటనలో ఆదిత్య మిట్టల్‌ను కలిశానని, రాష్ట్రంలో స్టీల్ ప్లాంట్ ఏర్పాటుపై అప్పుడే దాదాపు అవగాహన కుదిరిందని చెప్పారు.

## అమెరికాకు వ్యతిరేకంగా ఒక్క ముక్క కూడా మాట్లాడలేదు.

ప్రస్తావించ లేదని, నూటికి నూరు శాతం ఆయన అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కంట్రోల్‌లో ఉన్నారని విమర్శించారు. పార్లమెంటులో చర్చకు ప్రధాని రావడం లేదని, అందుకు ఆయన రాజీపడమే కారణమని అన్నారు. గుజరాత్‌లోని వడోదరలో జరిగిన 'ఆదివాసి అధికార్ సంవిధాన్ సమ్మేళన్'లో రాహుల్ పాల్గొన్నారు. 'పార్లమెంటులో 25 నిమిషాలు ప్రధానమంత్రి మాట్లాడినట్టు విన్నాను. కానీ కచ్చితంగా ఒక మాట చెప్పగలను. ఆయన అన్నివిధాలా రాజీపడినందునే పార్లమెంటు చర్చల్లో పాల్గొనడం లేదు. 25 నిమిషాల పాటు చేసిన ప్రసంగంలో అమెరికాకు వ్యతిరేకంగా ఒక్క ముక్క కూడా మాట్లాడలేదు. 100 శాతం ట్రంప్ కంట్రోల్‌లో ఆయన ఉన్నారు' అని రాహుల్ ఆరోపించారు. అమెరికాతో వాణిజ్య డీల్ పేరుతో భారత వ్యవసాయ రంగానికి తలుపులు బార్లా తెరిచారని, దీంతో దేశీయంగా రైతుల పతనం ఖాయమని అన్నారు. 'ఇక్కడ ఉన్నవారంతా చిన్న రైతులు. అమెరికాలో వేలాది ఎకరాల వ్యవసాయ భూములున్నాయి. ఇక్కడ రైతులు చేతులతో పనిచేస్తే, అక్కడ మెషీన్లతో పనిచేస్తారు. అమెరికా ఉత్పత్తులు భారత్‌కు రావడం మొదలైతే మన రైతుల పని ముగిసినట్టే' అని విశ్లేషించారు. గిరిజనులకు చెందిన భూములు, నీకు ,, అడవులను బీజేపీ లక్ష్యంగా చేసుకుంటోందని రాహుల్ ఆరోపించారు. ఆదివాసీలు అంటే భారత్‌లో నివసించే వారని, భూములు, నీళ్లు, అడవులపై నిజమైన హక్కులు వారివేనని అన్నారు. నరేంద్ర మోదీ, ఇతర బీజేపీ నేతలు ఆదివాసీ నాయకుడు బిర్సా ముండా విగ్రహం ముందు చేతులు కట్టుకుని నిలబడతారని, నిజానికి బిర్సా ముండా జరిపిన పోరాట సిద్ధాంతాలు ఏవైతే ఉన్నాయో వాటిపై దాడి చేస్తున్నారని విమర్శించారు. ఆదివాసీలను వనవాసీలుగా సంబోధిస్తూ వారి హక్కులను బీజేపీ కొల్లగొడుతోందని విమర్శించారు. పశ్చిమాసియా ఉద్రిక్తతలను గురించి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పార్లమెంటులో మాట్లాడుతూ పరిస్థితి కోవిడ్ తరహాలా ఉందంటూ పేర్కొనడంపై లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ (ఘ్షబశ్రీ +ఖఅస్త్రఱ) స్పందించారు. కోవిడ్ మహమ్మారి సమయంలో జరిగిన విషాదాల గురించి ఆయన మరిచిపోయారా? అని ప్రశ్నించారు. పార్లమెంటు వెలుపల మీడియాతో రాహుల్ మంగళవారంనాడు మాట్లాడారు. 'పార్లమెంటులో ఆయన (మోదీ) నిన్న సందర్భోచితం కాని మాటలు మాట్లాడారు. కరోనా మహమ్మారితో ప్రస్తుత సందర్భాన్ని పోల్చారు. ఎల్పీజీ, పెట్రోల్ ధరల్లో ఇప్పుడే పెరుగుదల మొదలైంది. ఇంతలోనే పరిస్థితిని కరోనా మహమ్మారి రోజులతో ఆయన పోలుస్తున్నారు. కరోనా విరుచుకుపడిన సమయంలో జరిగిన విషాదాల గురించి ఆయన మరిచిపోయినట్టున్నారు' అని రాహుల్ అన్నారు. దేశ విదేశాంగ విధానంపై రాహుల్ విమర్శలు గుప్పిస్తూ, దేశ విదేశాంగ విధానం మోదీ వ్యక్తిగత విదేశాంగ విధానంగా మారిందని, అంతర్జాతీయంగా ఇదొక హాస్యాస్పద అంశంగా మారిందని అన్నారు. 'మోదీ రాజీపడితే మన విదేశాంగ విధానం కూడా రాజీపడినట్టే. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో మోదీ రాజీకొచ్చినట్టే కనిపిస్తోంది' అని వ్యాఖ్యానించారు.

## "అప్పుడు వేరు.. ఇప్పుడు వేరు" భారత్ స్థానం మారింది

ఎలాంటి కొరతలూ లేవని రోజూ చెప్తున్నా క్షేత్రస్థాయిలో పరిస్థితులు మాత్రం భిన్నంగా ఉంటున్నాయి. దీంతో వాస్తవ పరిస్థితిపై సోషల్ మీడియాలో సెటైర్లు సైతం వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఇవాళ అఖిలపక్ష భేటీ ఏర్పాటు చేసిన కేంద్రం.. దాదాపు గంటా 45 నిమిషాల పాటు వివరణ ఇచ్చింది. దేశంలో గ్యాస్, చమురు నిల్వల పరిస్థితిపై ఇందులో క్లారిటీ ఇచ్చింది. పశ్చిమ ఆసియాలో కొనసాగుతున్న ఉద్రిక్తతల నేపథ్యంలో దేశంలో ఇంధన భద్రతపై ఇవాళ అఖిలపక్ష సమావేశంలో కేంద్రం స్పష్టత ఇచ్చింది. భారతదేశ ఇంధన భద్రత పటిష్టంగా ఉందని, అదనపు చమురు, గ్యాస్ వస్తున్నాయని రాజకీయ పార్టీలకు హామీ ఇచ్చింది. దేశంలో "తగినంత ఇంధన భద్రత" ఉందని, ఇంధన అవసరాలు తగినంతగా తీరుతున్నాయని తెలిపింది. ఇప్పటికే ముందస్తు బుకింగ్‌లు చేశామని, పలు దేశాలతో చర్చలు జరుపుతున్నామని, అలాగే ఎలాంటి అంతరాయం కలగకుండా సరఫరా మార్గాలను కూడా వైవిధ్యపరుస్తున్నామని పేర్కొంది. హార్ముజ్ జలసంధి ద్వారా ఎల్పిజి లభ్యత, రవాణాపై ప్రతిపక్షాలు లేవనెత్తిన ఆందోళనలపై స్పందిస్తూ.. అంతా అదుపులోనే ఉందని, రాబోయే 4-5 రోజుల్లో నాలుగు నౌకలు రేవుకు చేరుకోనున్నాయని తెలిపింది. ఎలాంటి కొరత లేదని, తగినంత నిల్వలు అందుబాటులో ఉన్నాయని పేర్కొంది. ప్రభుత్వం భౌగోళిక రాజకీయాలపై పూర్తి పట్టుతో ఉందని, వెనుకడుగు వేయడం లేదని స్పష్టం చేసింది. ఆందోళన చెందాల్సిన పనిలేదని, అందరినీ కలుపుకొని పోవడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని, ప్రతిపక్షం ఎప్పుడైనా ప్రభుత్వంతో సంప్రదింపులు జరపవచ్చని కేంద్రం హామీ ఇచ్చింది. ప్రపంచ దేశాల దృష్టిలో భారత్ స్థానం గత కొన్నేళ్లుగా గణనీయంగా మారిందని ప్రధాని మోదీ కొనియాడారు. ఈ మేరకు దేశ రాజధాని New Delhiలో నిర్వహించిన What India Thinks Today సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. భారత్ టెక్నాలజీ వినియోగదారుడి స్థాయి నుంచి ఉత్పత్తిదారుగా ఎదిగిందని స్పష్టం చేశారు. అంతే కాకుండా దేశ ఆర్థిక ప్రగతి, అంతర్జాతీయ సంబంధాలు, సాంకేతిక రంగాల్లో భారత స్థానం గురించి విశదీకరించారు. కాగా గత కొన్ని సంవత్సరాల్లో ప్రపంచ దేశాల దృష్టిలో భారత్ స్థానం గణనీయంగా మారిందని ప్రధాని నరేంద్ర మోదీ తెలిపారు. ఒకప్పుడు టెక్నాలజీ వినియోగదారుడిగా ఉన్న భారత్, ఇప్పుడు ఉత్పత్తిదారుగా, ఇన్నోవేషన్ కేంద్రంగా ఎదుగుతోందన్నారు. రాజకీయాలు, ఆర్థిక వ్యవస్థ, ఆరోగ్యం, సంస్కృతి వంటి అన్ని రంగాల్లో భారత్ ప్రభావం విస్తరిస్తోందని ఆయన స్పష్టం చేశారు. భారత్ టెక్నాలజీ స్వీకరణలో అగ్రగామిగా నిలుస్తోందని ప్రధాని పేర్కొన్నారు.

## ఆరోజే పార్టీ పేరు, జెండా ఆవిష్కరణ ఉంటుంది

వచ్చే ఏప్రిల్ 25వ తేదీన కొత్త పార్టీ పెట్టబోతున్నట్లు అధికారిక ప్రకటన చేశారు. ఆరోజే పార్టీ పేరు, జెండా ఆవిష్కరణ ఉంటుందని వెల్లడించారు. మేడ్చల్ మునీరాబాద్ గ్రామంలోని అద్వయ కన్వెషన్‌లో నిర్వహించే పార్టీ ఆవిర్భావ సభకు నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని కోరారు. మార్పు కోరుకునే అభ్యుదయ వాదులు అందరూ తనతో కలిసి రావాలని విజ్ఞప్తి చేశారు. శ్రీరాముడి దయతో అందరినీ కలుపుకొని పోతామని హామీ ఇచ్చారు. తన మెట్టినిల్లు అయిన నిజామాబాద్‌లోని జాగృతి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె ఈ ప్రకటన చేశారు. అనంతరం ఖిల్లా రామాలయంలో నిర్వహించిన సీతారాముల కళ్యాణోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. 'నేను నిజామాబాద్ కోడలిని.. తెలంగాణ బిడ్డను. నిజామాబాద్ మట్టి మంచిది. నిజామాబాద్ నుంచి తీసుకునే ఆలోచన, నిర్ణయం దేశాన్ని ప్రభావితం చేస్తుంది. అందుకే తొలి ప్రకటన ఇక్కడినుంచి చేయాలని నిర్ణయించుకున్నాను. రాష్ట్రంలో బలమైన రాజకీయ శక్తి కావాలి. సర్వోదయ తెలంగాణ సాధన కోసమే కొత్త పార్టీ రావాలి. తెలంగాణ సాధించి పన్నెండేళ్లు దాటింది. నీళ్లు, నిధులు, నియామకాలు సంపూర్ణంగా సాధించు కోలేకపోయాం. ఎలాంటి పరిపాలనలో ఉన్నామో ప్రజలు ఆలోచించాలి. కొత్త రాజకీయ పార్టీ ఉండాలని బలంగా కోరుకుంటున్నాం' అని కవిత ప్రకటన చేశారు. కొత్త తరం నాయకత్వానికి, మహిళా సాధికారతకు పార్టీలో పెద్దపీట వేయనున్నట్లు కవిత వెల్లడించారు. అయితే.. బీఆర్ఎస్ నుంచి బయటకు వచ్చిన తర్వాత కవిత తీసుకున్న ఈ నిర్ణయం రాష్ట్ర రాజకీయాల్లో పెను సంచలనంగా మారింది. ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బీజేపీ మరియు బీఆర్ఎస్ వర్గాల్లో ఈ కొత్త పార్టీ ప్రభావంపై ముమ్మర చర్చ సాగుతోంది. తెలంగాణ సెంటిమెంట్‌తో పాటు సాంస్కృతిక మూలాలను బలంగా విశ్వసించే కవిత, ఈ పార్టీ ద్వారా ప్రజల్లోకి ఎలా వెళ్తారనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తన రాజకీయ పార్టీ ఏర్పాటుపై కీలక ప్రకటన చేశారు. ఏప్రిల్ 25వ తేదీన తన పార్టీని అధికారికంగా ప్రకటించనున్నట్టు తెలిపారు. తాను సొంతంగా ఒక కొత్త రాజకీయ పార్టీని స్థాపించబోతున్నట్లు ఇప్పటికే ఆమె పలు సందర్భాల్లో వెల్లడించడం తెలిసిందే. మేడ్చల్ జిల్లా మునీరాబాద్‌లోని అద్వయ కన్వెన్షన్‌లో ఏప్రిల్ 25న ఉదయం 8 గంటలకు పార్టీ ఆవిర్భావ సభను నిర్వహించనున్నట్లు కవిత పేర్కొన్నారు. ఈ వేదికపై పార్టీ పేరు, జెండాను ఆవిష్కరించనున్నట్లు ఆమె వివరించారు. నేడు శ్రీరామనవమి పర్వదినం కావడంతో, పార్టీకి సంబంధించిన కీలక అప్ డేట్ ఇస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా కవిత స్పందిస్తూ, "ఇప్పటివరకు మగవాళ్లు పెట్టిన పార్టీలనే చూశారు. ఇప్పుడు ఓ తెలంగాణ ఆడబిడ్డగా నేను పార్టీ పెడితే ఎలా ఉంటుందో మీరే చూస్తారు" అని అన్నారు. తమ పార్టీలో యువత, మహిళలకు సముచిత స్థానం కల్పిస్తామని ఆమె హామీ ఇచ్చారు. తెలంగాణ జాగృతి ద్వారా ఇప్పటికే ప్రజల్లో ఉన్న కవిత, ఇప్పుడు ప్రత్యక్ష రాజకీయాల్లోకి సొంత పార్టీతో అడుగుపెట్టనుండటం ఆసక్తి రేపుతోంది. పార్టీ విధివిధానాలు, భవిష్యత్ కార్యాచరణపై ఏప్రిల్ 25న పూర్తి స్పష్టత రానుంది. ప్రపంచ టెక్ హబ్స్ జాబితాలో 6వ స్థానంలో ఉన్న బెంగళూరును, 26వ స్థానంలో ఉన్న హైదరాబాద్‌తో పోల్చడం తగదని ఆయన అన్నారు. గురువారం నాడు కర్ణాటక శాసనసభలో బెంగళూరు అభివృద్ధిపై జరిగిన చర్చలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. 'ఈ జాబితాలో శాన్ ఫ్రాన్సిస్కో మొదటి స్థానంలో, లండన్ రెండో స్థానంలో ఉన్నాయి. 5వ స్థానంలో ఉన్న బీజింగ్ తర్వాత బెంగళూరు 6వ స్థానాన్ని దక్కించుకుంది.

# ఏఐపికేఎంఎస్ రాష్ట్ర కోశాధికారిగా జి. కిషన్ నియామకం

**కామారెడ్డి జిల్లా కేంద్రంలో జరిగిన రాష్ట్ర మహాసభలలో ఏకగ్రీవ ఎన్నిక...**

కమ్మర్పల్లి మండల **హంస కలం వార్త, తెలుగు దినపత్రిక 28-మార్చ్ -26:** అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం, ఏఐపీకేఎంఎస్ రాష్ట్ర ప్రథమ మహాసభలు, కామారెడ్డి జిల్లా కేంద్రంలో జరగగా ఏకగ్రీవంగా మోర్తాడ్ మండలంకు చెందిన జి. కిషన్ ను రాష్ట్ర కోశాధికారిగా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు వారు తెలిపారు. ప్రస్తుతం నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడిగా, రాష్ట్ర నాయకులుగా కొనసాగుతూ, వ్యవసాయ కార్మిక సంఘం బలోపేతంకోసం ఎంతో కృషి చేస్తున్న కిషన్, మహాసభలలో కోశాధికారిగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా కిషన్ మాట్లాడుతూ, రాష్ట్రంలో వ్యవసాయ కూలీల పరిస్థితి కనీస కూలీలు లేకపోవడం వల్ల అగమ్య గోచరంగా మారిందన్నారు. నేడు వ్యవసాయాన్ని నమ్ముకున్న వారు, భూములను నమ్ముకొని వ్యవసాయ కూలీలుగా మారి వలసలకు వెళ్లాల్సినటువంటి దుస్థితి ప్రస్తుతము పాలకుల నిర్లక్ష్యం కారణంగా నెలకొందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పల్లెలే దేశ పునాదులు అని చెబుతున్నారు. కానీ ఈ దేశానికి పంటలు పండిస్తూ, ఆహార పండి గింజలు ఉత్పత్తి చేసే వ్యవసాయ కూలీలకు ఉపాధి లేకుండా కనీస వేతనాలు లేకుండా చేస్తున్నటువంటి దుస్థితి నెలకొంది



అన్నారు. నేడు వ్యవసాయ కూలీలు లేకుండా ఏమీ పండించలేనటువంటి పరిస్థితి నేడు నెలకొన్న ఆ వ్యవసాయ కూలీలకు కడుపునిండా తిండి, కనీస వైద్య సౌకర్యాలు, ఉండటానికి ఇళ్లు లేనటువంటి దీనస్థితిలోకి పాలకులు నెట్టి వేస్తున్నారన్నారు అని జి కిషన్ పేర్కొన్నారు . కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న వ్యవసాయ కూలీల వ్యతిరేక విధానాలపై పోరాటాలు చేయడానికి వ్యవసాయ కూలీలు సమయత్వం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం అనునిత్యం వ్యవసాయ కూలీల సమస్యలపై పోరాటం చేయడానికి సిద్ధంగా ఉందన్నారు.

# కేపీహెచ్‌బీ పోలీస్ స్టేషన్ పరిధిలో అంతర్రాష్ట్ర గృహా చోరీలకు పాల్పడుతున్న నేరస్తుడు ఒకరిని అరెస్ట్ చేయడం జరిగింది




**హంస కలం వార్త, తెలుగు దినపత్రిక 28- మార్చ్ -26:** అరెస్టు చేసిన నిందితుడు వివరాలు: పెదవల్లి సంజయ్ కుమార్ ఏ సంజయ్, తండ్రి: శ్రీనివాస్ రావు, వయస్సు: 25 సంవత్సరాలు, ఉద్యోగం: ప్రైవేట్, ప్రస్తుత నివాసం: హాఫీజ్‌పేట్, మియాపూర్, హైదరాబాద్. చీ/రా.చిలకలూరు , గుంటూరు,ఆంధ్రప్రదేశ్ నిందితుడి వద్ద నుండి సుమారు రూ. 2,80,000 విలువ గల బంగారు ఆభరణాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అనంతరం నిందితుడిని న్యాయస్థానంలో హాజరుపరచినాము.ఇతను గతంలో కూడా ఆంధ్ర తెలంగాణ రాష్ట్రాలలో కలిపి పది గృహ చోరీ కేసుల్లో పాల్గొన్నాడు. కేపీహెచ్‌బీ పోలీసులు ప్రజలకు సూచిస్తున్నది ఏమనగా, ఇళ్లను ఖాళీగా వదిలి వెళ్లే సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, అనుమానాస్పద వ్యక్తులు కనిపించిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని కోరుతున్నారు

# గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని,కొనసాగించాలి ప్రజా వ్యతిరేక చట్టాలను,రద్దు చేయాలి

**సిపిఎం పిలుపు.**

గద్వాల జిల్లా**హంస కలం వార్త, తెలుగు దినపత్రిక 28- మార్చ్ -26:** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని, కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని, ఈ నెల 30న జరిగే ధర్నాకు ఉపాధి కూలీలు, ప్రజలు అధిక సంఖ్యలో హాజరుకావాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ వెంకటస్వామి,జిల్లా ప్రజలకు పిలుపునిచ్చారు. శనివారం జిల్లా కేంద్రంలోని స్థానిక సిపిఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంలో రోజురోజుకు పెరుగుతున్న నిరుద్యోగాన్ని తగ్గించాల్సిన కేంద్ర ప్రభుత్వం, గ్రామీణ ప్రాంతాలలో యువతకు ఉపాధి కల్పించే గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దుచేసి వారి ఉపాధిని కొల్లగొట్టిందని విమర్శించారు. బిజెపి హయాంలో ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ పెరిగిందని, రైతు వ్యతిరేక వ్యవసాయ చట్టాలు మద్దతు వ్యవస్థను నాశనం చేయడానికి తీసుకువచ్చారని, పోరాటాల



ద్వారా సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దు చేసి కార్మికులను బానిసలుగా మార్చే లేబర్ కోడ్ లను తీసుకువచ్చారని విమర్శించారు. గ్రామీణ ప్రాంతాల్లో వలసలను నివారించడానికి ప్రజల కొనుగోలు శక్తిని పెంచడానికి అంతో ఇంతో ఉపయోగపడే గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని సైతం రద్దుచేసి దేశ ప్రజలకు తీవ్ర అన్యాయం చేశారని విమర్శించారు. అప్రజాస్వామిక పద్ధతుల్లో మహాత్మ గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దుచేసి, జిరాంజీ పథకం తీసుకొచ్చారని దీనివల్ల దేశంలో నిరుద్యోగ సమస్య మరింత పెరిగే అవకాశం ఉందన్నారు. నానాటికి పెరుగుతున్న నిరుద్యోగాన్ని తగ్గించాల్సిన కేంద్ర ప్రభుత్వం ప్రజలకు ఉపయోగపడే చట్టాలను సైతం రద్దుచేసి బిల్లుల రూపంలో తీసుకురావడం ప్రజాస్వామికమన్నారు.ఇప్పుడు ఏకంగా ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేసేందుకు, చట్టాన్ని రద్దు చేసి బిల్లు రూపంలో ముందుకు తీసుకొచ్చిందన్నారు. గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పరిరక్షించుకునేందుకు, ప్రజా వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని ఈనెల 30న అనగా సోమవారం రోజు జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట, జరిగిన ధర్నాకు ఉపాధి కూలీలు, కార్మికులు , ప్రజలు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు వివి నరసింహ, ఉప్పేర్ నరసింహ నాయకులు వెంకట్ రాములు, అంజి , ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# ఆడపిల్లలకు రక్షణ ఇవ్వని విద్యా శాఖ మంత్రి

**ప్రభుత్వంలో విద్యా శాఖ వ్యవస్థ పూర్తిగా విఫలం**

**హిందూ వాహిని పాలమూరు విభాగ్ కన్వీనర్**

**అభిలాష్ హౌదేకార్**

వనపర్తి వనపర్తి బ్యూరో **హంస కలం వార్త, తెలుగు దినపత్రిక 28- మార్చ్ -26:** కేశవ స్మారక కార్యాలయంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో విద్య శాఖకు ప్రత్యేక మంత్రి లేకపోవడం,అధికారులలో నిర్లక్ష్య ధోరణి ఉన్నందునే ఇవాళ వ్యవస్థ పక్కదారి పడుతుంది . ప్రైవేట్ యాజమాన్య పాఠశాలలు ఇష్టనుసారంగ వ్యవహరిస్తూ అర్హత లేని వారికి విద్యాలయాలలో, పాఠశాలలో చేర్పించుకోవడం వలన వారికి అవగాహన లేకపోవడం వల్లనే ఆడపిల్లలపై ఇలాంటి సంఘటనలు జరుగుతున్నయి.విద్య సంస్థలలో అధ్యాపకులు, విద్యార్థులు, పేరెంట్స్ తో కమిటీ ఏర్పాటు చేసి అందరి మంచి చేడుల గురించి అవగాహన సదస్సులు కల్పించాలి.విద్యార్థినిలకు కేర్ టెకర్ గా మహిళలనే నియమించాలి. అధ్యాపకులకు, కేర్ టెకర్, వార్డెన్ లకు అవగాహన సదస్సు నిర్వహించకపోవడం, సీసీ కెమెరాలు లేకపోకడం, బాత్రూం లు సరిగ్గా లేకపోవడం ఇలాంటి చిన్న చిన్న సమస్యలే పెద్ద వాటికీ దారితీస్తేవి అని జిల్లాలో పెబ్బైర్ వంటి ప్రాంతాల్లో పలు చోట్ల మైనర్ పిల్లలపై అఘాత్యాలకి పాల్పడుతున్నావారిని వృత్తిని ( ప్రైవైట్, ప్రభుత్వ విద్య సంస్థలు )నుండి తొలగించి వారికీ ఎందులోనూ జాబ్ రాకుండా చర్యలు తీసుకోవాలి. ఒక పక్క కేంద్ర ప్రభుత్వం ఆడపిల్లల చదువు,ఉన్నతి కోసం భేటీ భచావో భేటీ పడావో, అమ్మాయిల రక్షణ కోసమే బలమైన చట్టాలు ప్రవేశపెట్టినది అని మనం గ్రహించాలి.అఘాత్యాలకి పాల్పడిన నిందితులకు కఠిన శిక్ష వేయాలి అన్యాయం జరిగిన వారి కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలబడాలని హిందూ వాహిని




జిల్లా శాఖ తరుపున ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ అరుణ్ గోడ్, పోలె పల్లి అరవింద్, పట్టణ కన్వీనర్ నంద, శ్రీ చరణ్ , సిద్దర్థ,సాయి కుమార్, వికాస్, వంశీ తదితర హిందూ వాహిని కార్యకర్తలు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమం కోసం కట్టుబడి కాంగ్రెస్ ప్రభుత్వం


**డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి**

**రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు**

వనపర్తి బ్యూరో **హంస కలం వార్త, తెలుగు దినపత్రిక 28- మార్చ్ -26:** ప్రవేట్ కార్పొరేట్ హాస్పిటల్లో అత్యవసర వైద్య సేవలు పొందిన పేదలను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన సీఎం సహాయనిధి, సీఎంఆర్ఎఫ్ 168చెక్కులను 38,99,500 /- రూపాయలను రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను దెబ్బతీసిన గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క క్రమశిక్షణతో ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టి పేద ప్రజలకు కావాల్సిన సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రికార్డు స్థాయిలో సీఎం రిలీఫ్ ఫండ్ ఇస్తున్నామని అన్నారు. పేదలకు ఆరోగ్యశ్రీ ద్వారా ఉచితంగా కార్పొరేట్ వైద్యం అందించటం జరుగుతుందన్నారు. ఆరోగ్యశ్రీ లేనివారికి చికిత్స అనంతరం సిఎంఆర్ఎఫ్ ద్వారా కొంత ఆర్థిక ఉపశమనం కల్పిస్తున్నామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలను గుర్తించి సంక్షేమానికి కృషి చేస్తుందని



అన్నారు.10 సంవత్సరాల నుంచి ఇవ్వని రేషన్ కార్డులను ప్రజా ప్రభుత్వం ఇచ్చి సన్న బియ్యం అందజేస్తున్నామని అన్నారు. త్వరలో కొత్త పింఛన్లను కూడా ప్రజా ప్రభుత్వం మంజూరు చేసే విధంగా ప్రణాళికలను తయారు చేస్తుందని తెలిపారు.సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందుకున్న లబ్ధిదారులు సీఎం రేవంత్ రెడ్డికి, డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డికి, ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో, టిపిసిసి ప్రధాన కార్యదర్శి నందిమల్ల యాదయ్య, వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్, వనపర్తి జిల్లా ఏఐపిసి ఉపాధ్యక్షులు నాగార్జున, వనపర్తి పట్టణ ప్రధాన కార్యదర్శి అడ్వకేట్ బాబా, పెద్దమందడి మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సి.పెంటన్న యాదవ్, వనపర్తి మండల్




మాజీవైస్ ఎంపీపీ సురేష్ , వనపర్తి అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ ఇర్ఫాన్ , శ్రీరంగాపురం సర్పంచ్ మద్దిలేటి,మెంటే పల్లె సర్పంచ్ రాములు,పెద్దగూడెం మాజీ సర్పంచ్ జానకమ్మ, కొండన్న,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎంట్ల రవి,అబ్దుల్లా, హరి బాబు రెడ్డి, పాండురవ్ , గట్టు మన్యం,మన్యం యాదవ్,గోవిందే ,రాములు, మనగిళ్ల బాల్ రాజు, పాతపల్లె చంద్రశేఖర్ , నందిమల్ల రామ్ , ద్వారాపోగు విజయ్, శ్రీనివాసులు, రమేష్, నందిమల్ల సందీప్ ,గోవర్ధన్, రాఘవేందర్ రెడ్డి, కృపాకర్ రెడ్డి, ఈశ్వర్ రెడ్డి,బాలరాజ్ , ఇమ్రాన్ ,శ్రీనివాస్ రెడ్డి, చెన్నయ్య,పెద్దమందడి సోషల్ మీడియా కోఆర్డినేటర్ గట్టు రాజు, తదితరులు పాల్గొన్నారు.

# బాధితుడికి ఎం.కే.ఎఫ్. ట్రస్ట్ సభ్యులు ఆర్థిక సహాయం అందజేత...



కమ్మర్పల్లి మండల **వహంస కలం వార్త, తెలుగు దినపత్రిక 28- మార్చ్ -26:** నిజామాబాద్ బాల్కొండ నియోజకవర్గం మోర్తాడ్ మండలం సుంకేట్ గ్రామానికి చెందిన కరోల్ల ప్రవీణ్ కుమార్ అనారోగ్య సమస్యలతో బాధపడుతుండగా, ఎం.కే.ఎఫ్.ట్రస్ట్ సభ్యులు ఈ విషయం తెలుసుకుని మానవతా దృక్పథంతో ముందుకు వచ్చి ఆర్థిక సహాయం శనివారం రోజున అందజేశారు.ఆయన చికిత్స నిమిత్తం ట్రస్ట్ సభ్యులు రూ.5,000 నగదు సహాయం అందజేశారు. ప్రవీణ్ కుమార్‌కు వైద్య చికిత్స అత్యవసరంగా అవసరమని తెలుసుకున్న ట్రస్ట్ ప్రతినిధులు స్పందించి ఈ సహాయం అందించారు. ఈ చర్య ట్రస్ట్ యొక్క సేవా తత్వాన్ని ప్రతిబింబించడంతో పాటు, సమాజానికి ఆదర్శంగా నిలుస్తోంది స్థానిక గ్రామ ప్రజలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు ఎర్రం సాయి చందర్, తాళ్ల విష్ణు, ఒడ్నాల శ్రీకాంత్, ఏనుగంటి శ్రీకాంత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ట్రస్ట్ ప్రతినిధులు మాట్లాడుతూ, అత్యవసర పరిస్థితుల్లో ప్రజలకు తోడుగా నిలవడం తమ బాధ్యతగా భావిస్తున్నామని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను మరింత విస్తరించనున్నట్లు వెల్లడించారు.

# షేట్‌పల్లిలో కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ



మోర్తాడ్ మండల **హంస కలం వార్త, తెలుగు దినపత్రిక 28- మార్చ్ -26:** నిజామాబాదు జిల్లా బాల్కొండ నియోజకవర్గం ?మోర్తాడ్ మండలంలోని షేట్‌పల్లి గ్రామంలో ప్రభుత్వం మంజూరు చేసిన కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమం శనివారం నిర్వహించారు. పేద కుటుంబాలకు ఆర్థిక సహాయం కల్పించే లక్ష్యంతో ప్రభుత్వం అందజేస్తున్న ఈ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు.? కళ్యాణ్ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి మండల తహసీల్దార్ చిలుక కృష్ణ ముఖ్య అతిథిగా విచ్చేసి, తాసిల్దార్ తో పాటు, సెట్టిపల్లి గ్రామ సర్పంచ్ పెగడ విజయ్ కుమార్, ఉప సర్పంచ్ బడే సాయిరాం, వార్డు సభ్యులు, జి. పి. ఓ. చేతులమీదుగా లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. "పేద కుటుంబాల్లో ఆడబిడ్డల పెళ్లిళ్లు భారం కాకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ పథకాలను ప్రవేశపెట్టిందని, అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.?ఈ కార్యక్రమంలో

**ఉప సర్పంచ్ సాయిరాం,**
**పంచాయతీ కార్యదర్శి,జీపీఓ**

కాంగ్రెస్ నాయకులు, రంజిత్, బిల్లాల శ్రీను, బద్దం దేవేందర్ గ్రామ కమిటీ సభ్యులు, లబ్ధిదారులు, గ్రామస్తులు పాల్గొన్నారు. తమ కుటుంబాలకు ఆర్థికంగా అండగా నిలుస్తున్న ప్రభుత్వానికి సహకరించిన అధికారులకు ఈ సందర్భంగా లబ్ధిదారులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# జిల్లా, రాష్ట్ర, ఇంచార్జ్ నాయకులకుఅభినందనలు తెలియజేసిన మోర్తాడ్ కాంగ్రెస్ నాయకులు...





మోర్తాడ్ మండల **హంస కలం వార్త, తెలుగు దినపత్రిక 28- మార్చ్ -26:** నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండలంలోని సుంకట్ గ్రామానికి చెందిన గంగా నరసయ్యకు జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు నియమిస్తూ,మోర్తాడ్ గ్రామానికి చెందిన వై. శ్రీ. అలియాస్ ఏలాల శ్రీనివాస్ కు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శిగా నియమిస్తూ, జిల్లా కేంద్రంలో గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాటిపల్లి నగేష్ రెడ్డి నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీలో పదవులు పొందిన నాయకులతోపాటు, మోర్తాడ్ మండలానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు సెట్టిపల్లి ఆనంద్, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బద్దం మైపాల్, సావెల్ గంగాధర్ పలువురు కాంగ్రెస్ నాయకులు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాటిపల్లి నగేష్ రెడ్డికి, టీజీఎండిసి చైర్మన్ ఈరవత్రి అనిల్ కు, రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డికి, రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డికి, బాల్కొండ ఇన్చార్జ్ పార్టీ నాయకులు సునీల్ రెడ్డికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

# రేషన్ కార్డులు ఉన్నవారికి శుభవార్త



**హంస కలం వార్త, తెలుగు దినపత్రిక 28- మార్చ్ -26:** హైదరాబాద్: రేషన్ కార్డు లబ్ధిదారులకు కేంద్ర ప్రభుత్వం తీపి కబురు అందించింది. ఏప్రిల్, మే, జూన్ నెలలకు సంబంధించిన రేషన్ బియ్యాన్ని ఏప్రిల్ నెలలోనే ఒకేసారి పంపిణీ చేయాలని కేంద్రం నిర్ణయించింది. ప్రస్తుతం భారత ఆహార సంస్థ (ఖీజ×) గోదాముల్లో బియ్యం నిల్వలు భారీగా పేరుకుపోవడంతో, రాబోయే కొత్త ధాన్యానికి చోటు కల్పించేందుకు ప్రభుత్వం ఈ కీలక అడుగు వేసింది. ప్రస్తుతం నెలకు ఒక్కో వ్యక్తికి 6 కిలోల చొప్పున బియ్యం ఇస్తున్నారు. మూడు నెలల కోటా కలిపి ఏప్రిల్‌లో ఒక్కో వ్యక్తికి 18 కిలోల బియ్యం అందుతాయి. ఒక కుటుంబంలో నలుగురు సభ్యులుంటే 72 కిలోలు, ఐదుగురు సభ్యులుంటే ఏకంగా 90 కిలోల బియ్యాన్ని ఒకేసారి పంపిణీ చేస్తారు. గత సీజన్లకు సంబంధించిన కస్టమ్ మిల్లింగ్ రైస్ (జవీ=) భారీగా చేరడం, త్వరలో యాసంగి ధాన్య సేకరణ ప్రారంభం కానుండటంతో గోదాములను ఖాళీ చేయడం అత్యవసరంగా మారింది. మూడు నెలల కోటాను ఒకేసారి అందించేందుకు వీలుగా పౌరసరఫరాల శాఖ సాఫ్ట్‌వేర్‌లో మార్పులు చేస్తోంది. లబ్ధిదారులు ఒకేసారి వేలిముద్ర వేయాలా లేక మూడుసార్లు వేయాలా అనే సాంకేతిక అంశంపై అధికారులు కసరత్తు చేస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 1.05 కోట్ల రేషన్ కార్డుల పరిధిలోని 3.40 కోట్ల మంది లబ్ధిదారులకు ఈ నిర్ణయం వర్తిస్తుంది. ఇందుకోసం సుమారు 6 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని సిద్ధం చేస్తున్నారు. ఏప్రిల్ 1 నాటికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి పంపిణీ ప్రారంభించాలని యోచిస్తున్నారు.

# బాల్య వివాహాలు లేని మండలముగా, తీర్చి దిద్దుదాం

**ఎంపీడీవో చెన్నయ్య**



**హంస కలం వార్త, తెలుగు దినపత్రిక 28- మార్చ్ -26:** గట్టు మండలం కేంద్రంలో, ఈరోజు జరిగిన సర్పంచ్,ఉప సర్పంచ్ కార్యక్రమంలో మాట్లాడుతూ...ప్రతి గ్రామపంచాయతీ లో బాలికల విద్య - జండర్ సమంత్వం పై ప్రత్యేక మైన కార్యక్రమం చేయాలని బాలికల హాజరు పెరిగేటట్లు, బాలికలు విద్య కొనసాగింపు లో ఎదురయ్యే సమస్యల పరిష్కరిస్తూ,ముందుకు వాడే విధంగా గ్రామపంచాయతీ సర్పంచులు, ఉప సర్పంచులు ప్రత్యేకమైన కార్యాచరణ చేయాలని, గట్టు మండలం ఎంపీడీవో చెన్నయ్య అన్నారు. ఈ సందర్భంగా ఎం.వి ఫౌండేషన్ ఆధ్వర్యంలో గట్టు మండల కేంద్రంలో,ఎంపీడీవో కార్యాలయంలో గ్రామ పంచాయతీ సర్పంచులు ఉప సర్పంచ్ల సమావేశంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడడం జరిగింది. అదేవిధంగా జోగులాంబ గద్వాల జిల్లా డీసీపీయూ ఆఫీసర్ నరసింహ, మాట్లాడుతూ ప్రతి గ్రామపంచాయతీలో బాల్య వివాహ కులు జరగకుండా చర్యలు తీసుకోవాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో 14 గ్రామ పంచాయతీల సర్పంచులు,ఉప సర్పంచ్లు పాల్గొని, బాలికల విద్య పై ప్రత్యేకమైన కార్యక్రమాలు చేపడతామని ఈ సందర్భంగా సర్పంచులందరూ ప్రణాళికలు చేయటం జరిగింది. ఈ సమావేశంలో 14 గ్రామాల, సర్పంచులు, ఉప సర్పంచ్ లో, తదితరులు పాల్గొన్నారు.

# జన్మదినం మరియు కేశఖండన కార్యక్రమానికి హాజరై, నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి.



**హంస కలం వార్త, తెలుగు దినపత్రిక 28- మార్చ్ -26:** ఈరోజు గద్వాల నియోజకవర్గం గద్వాల పట్టణంలోని పాత హౌసింగ్ బోర్డు కాలనీ లో, రామాంజనేయులు కుమార్తె మొదటి జన్మదిన వేడుకకు మరియు గద్వాల మండలం రేపల్లె గ్రామంలో,ముని కుమార్తె కేశఖండన కార్యక్రమానికి,బాసు హనుమంతు నాయుడు హాజరై,చిన్నారిలను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్,ఉప సర్పంచ్, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు....

# రికార్డుల మీద రికార్డ్ సృష్టిస్తోన్న వెండి ధర..

# దీపావళి నాటికి కిలో ఎంతకు చేరుకుంటుందో తెలిస్తే షాక్..




బంగారం తర్వాత ఎక్కువగా కొనడానికి ఆసక్తిని చూపించే లోహం వెండి. కొన్ని సంవత్సరాల క్రితం వరకూ వెండి చాలా సాధారణంగా ఉపయోగించబడేది.. అయితే ఇప్పుడు వెండిని వివిధ రకాలుగా ఉపయోగిస్తున్నారు. వెండి కరెన్సీగా, ఆభరణాల తయారీలో, కొన్ని పారిశ్రామిక ప్రక్రియలలో ఉపయోగిస్తున్నారు. అంతేకాదు ముదుపరులు వెండిని మంచి పెట్టుబడిగా కూడా భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో వెండి ధరలు చుక్కలను తాకుతూ నిరంతరం పెరుగుతూనే ఉన్నాయి. వెండి ధర కిలో ఇప్పుడు లక్ష దాటింది. అయితే దీపావళి నాటికి వెండి ధరలు మరింత పెరగవచ్చని.. దాదాపు రూ. లక్ష 30 వేలకు చేరుకుంటాయని నిపుణులు భావిస్తున్నారు. ఈ రోజుల్లో వెండి పెట్టుబడిదారులను ఆకర్షిస్తోంది. నిరంతరం రికార్డులను బద్దలు కొడుతున్న వెండి ధరలు.. ఇప్పుడు కొత్త శిఖరాల వైపు కదులుతున్నాయి. ఈ దీపావళి నాటికి వెండి ధర కిలోకు రూ.1.30 లక్షలకు చేరుకుంటాయని నిపుణులు భావిస్తున్నారు. ఈ అంచనా పెట్టుబడిదారులకే కాదు, సామాన్యులకు కూడా పెద్ద సంకేతం. కేడియా అడ్వైజరీ డైరెక్టర్ అజయ్ సురేష్ కేడియా ప్రకారం.. దీపావళి వరకు వెండి ధరలు మరింత పెరిగే అవకాశం ఉంది. వెండి ధర రూ. 1 లక్ష 25 వేల నుంచి రూ. 1 లక్ష 30 వేలకు పెరగవచ్చు. దీనికి ప్రపంచ మార్కెట్లో సాంకేతిక పురోగతి అతిపెద్ద కారణమని ఆయన పేర్కొన్నారు. అలాగే ఇటీవల అంతర్జాతీయ మార్కెట్లో వెండి ఔన్సుకు %వి%37 స్థాయిని తాకింది. ఇది ఒక ముఖ్యమైన కారణం అంతేకాదు అమెరికా, చైనా మధ్య వాణిజ్య ఉద్రిక్తతలు తగ్గడం పారిశ్రామిక డిమాండ్‌ను పెంచింది. క్లీన్ ఎనర్జీ, 5% టెక్నాలజీ, ఎలక్ట్రిక్ వాహనాలు (%జుఎ%లు) వంటి పారిశ్రామిక రంగాలలో వెండిని 53-56% వరకు ఉపయోగిస్తున్నారు. దీని కారణంగా వెండికి డిమాండ్ నిరంతరం పెరుగుతోంది.

### బంగారం-వెండి నిష్పత్తి ప్రభావం

ప్రస్తుతం బంగారం వెండి నిష్పత్తి 91కి దగ్గరగా ఉందని,.. బంగారంతో పోలిస్తే వెండి ఇప్పటికీ పెట్టుబడికి ఆకర్షణీయంగా ఉందని ఇది చూపిస్తుందని అజయ్ కేడియా అన్నారు. చారిత్రాత్మకంగా ఈ నిష్పత్తి అరుదుగా 90 కంటే ఎక్కువగా ఉంది. అది తగ్గినప్పుడు, వెండి ధరలు పెరుగుతాయి. సిల్వర్ ఇన్స్టిట్యూట్ ఇటీవల నివేదిక ప్రకారం వెండి సరఫరా తగ్గడంతో పాటు రోజు రోజుకీ వెండికి డిమాండ్ పెరుగడం కూడా ధరల పెరుగుదలకు ఒక కారణం. మరోవైపు డిమాండ్ కు తగ్గట్లుగా వెండి సప్లయి లేదు.. ఈ కారణంగా వెండి లోటులో ఉన్న ఐదవ సంవత్సరం ఇది. ఈ లోటు వెండి ధరలను మరింత పెంచింది. వనవాస సమయంలో పాండవులు నిర్మించిన శివాలయాలు.. ఎక్కడ ఉన్నాయంటే.. ఈ ఫోటోలో మీరు మొదట చూసిన చిత్రం మీ వ్యక్తిత్వాన్ని తెలియజేస్తుంది సమయం విలువ తెలియని వ్యక్తి జీవితం వ్యర్థం అంటున్న విదుర నీతి మెట్ల కింద టాయిలెట్ ఉంటే.. నివారణ చర్యలు ఏమిటంటే.. పెరుగుతున్న పెట్టుబడి ఆసక్తి వెండిలో పెట్టుబడులను ప్రోత్సహించడంలో ఎక్స్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్స్ (%జుఖీ%లు) ముఖ్యమైన పాత్ర పోషించాయి. గతంలో ధన్ తేరస్ లేదా అక్షయ తృతీయ వంటి సందర్భాలలో మాత్రమే వెండిని కొనుగోలు చేసేవారు.. అయితే ఇప్పుడు ప్రజలు వెండిని మంచి పెట్టుబడిగా చూస్తున్నారు. డిజిటల్ వెండి ,ల ద్వారా తక్కువ మొత్తంలో చిన్న పెట్టుబడిదారులు కూడా ఇందులో పాల్గొంటున్నారు. మ్యూచువల్ ఫండ్స్ కూడా వెండిని మల్టీ-అసెట్ ఫండ్లలో చేర్చడం ప్రారంభించాయి. ఇది వెండి పెట్టుబడి విషయంలో ప్రజాదరణను పెంచింది.

### భవిష్యత్తు గురించిన అంచనా ఏమిటి?

ఈ ఏడాది చివరి నాటికి ముఖ్యంగా దీపావళి నాటికి వెండి ధర కిలోకి రూ.1.30 లక్షలకు చేరుకోవచ్చని కేడియా అంటున్నారు. గత 60 రోజుల్లో వెండి 24% రాబడిని ఇచ్చింది. ఇది ఇతర పెట్టుబడి ఎంపికల కంటే చాలా ఎక్కువ. పారిశ్రామిక డిమాండ్, సరఫరా లేకపోవడం, పెట్టుబడిదారులలో ఆసక్తి పెరుగుతున్న కారణంగా.. వెండి ధరల్లో ఈ పెరుగుదల కొనసాగే అవకాశం ఉంది. అదే సమయంలో బంగారం కంటే వెండి రాబడికి మంచి ఎంపికగా పరిగణించబడుతుంది. నిపుణుల అభిప్రాయం ప్రకారం ఇది దీర్ఘకాలిక పెట్టుబడికి ఒక సువర్ణావకాశం. ఈ దీపావళికి మీరు పెట్టుబడి పెట్టాలని ప్లాన్ చేస్తుంటే.. వెండి ధరలపై దృష్టి పెట్టండి. ఎందుకంటే ప్రస్తుతం ఉన్న పరిస్థితులను పరిగణలోకి తీసుకుంటే వెండి ధర.. దాని రికార్డ్ ని అదే బీట్ చేసే స్టేజ్ కి చేరుకుంటుందని మార్కెటింగ్ రంగ నిపుణులు చెబుతున్నారు. ఇది రికార్డుల తర్వాత రికార్డులను సృష్టించగలదు.

# కుర్రాళ్ల కలల బైక్‌పై రూ.45 వేల తగ్గింపు..!

# బైక్ కొనలానుకుంటున్న వారికి ఇదే మంచి ఛాన్స్

కవాసకి మోటార్‌సైకిల్స్‌పై భారీ తగ్గింపులను ప్రకటించింది. జూన్ 2025 వరకు, నింజా 500, 900, ఎలిమినేటర్ వంటి బైక్‌లపై రూ.45,000 వరకు డిస్కౌంట్ లభిస్తుంది. ఈ ఆఫర్ నగరాలు, డీలర్‌షిప్‌లను బట్టి మారవచ్చు. వివరాల కోసం మీ దగ్గరి కవాసకి డీలర్‌ను సంప్రదించండి. కుర్రకారు స్పోర్ట్స్ బైకులంటే పడిచస్తారు. వాటిని రోడ్లపై రైయ్ రైమ్ మంటూ పరుగులు పెట్టించాలని కలలు కంటూ ఉంటారు. కానీ, ప్రస్తుతం బైక్‌లు ధరలు ఆకాశాన్ని తాకుతున్నాయి. దాంతో చాలా మంది కుర్రాళ్ల బైక్ కల కలగానే ఉండిపోతుంది. అలాంటి వారికోసమే అన్నట్లు.. ఓ స్పోర్ట్స్ బైక్ కంపెనీ భారీ ఆఫర్‌తో ముందుకొచ్చింది. కవాసకి ఇప్పుడు దేశంలోని తన ప్రసిద్ధ బైక్ లైనప్‌పై డిస్కౌంట్లను ప్రకటించింది. నింజా 500, 900, ఎలిమినేటర్, మరిన్నింటిపై రూ. 45,000 విలువైన డిస్కౌంట్లను పొందవచ్చు. అయితే ఈ ఆఫర్ లభ్యత, నగరం, డీలర్‌షిప్‌కు భిన్నంగా ఉండవచ్చు.




### కవాసకి నింజా 500

జూన్ 2025 లో కవాసకి నింజా 500 పై రూ.45,000 వరకు తగ్గింపు లభిస్తుంది. ఇందులో 451%, లిక్విడ్-కూల్డ్, ప్యారలల్ ట్విన్ ఇంజన్ ఉంది, ఇది 45.4 %, 43.6 చీఎ% టార్క్ ను ఉత్పత్తి చేస్తుంది. ఇది రూ.5.29 లక్షల (ఎక్స్-షోరూమ్) ప్రారంభ ధరకు లభిస్తుంది.

### కవాసక్గి 900

కవాసకి ప్రస్తుతం 900 పై రూ.40,000 వరకు తగ్గింపును అందిస్తోంది. దీని ప్రారంభ ధర రూ.9.52 లక్షలు (ఎక్స్-షోరూమ్). ఈ సూపర్‌నేక్డ్ మోటార్‌సైకిల్ 948% లిక్విడ్-కూల్డ్, ఇన్‌లైన్-ఫోర్ ఇంజిన్‌తో పనిచేస్తుంది, ఇది 125 98.6% టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది.

### కవాసకి నింజా 650

కవాసకి నింజా 650 బైక్ 649%, లిక్విడ్-కూల్డ్, ప్యారలల్ ట్విన్ ఇంజిన్ తో పనిచేస్తుంది, ఇది 68% పవర్, 64% టార్క్ ఉత్పత్తి చేస్తుంది. దీని ప్రారంభ ధర రూ. 7.27 లక్షలు (ఎక్స్-షోరూమ్) నుండి లభిస్తుంది.

### కవాసకి వెర్సిస్ 650


జూన్'25లో కవాసకి వెర్సిస్ 650 రూ.20,000 వరకు ఆఫర్‌లను అందుకుంటుంది. ఇది 649%, లిక్విడ్-కూల్డ్, ప్యారలల్ ట్విన్ ఇంజిన్‌ను కలిగి ఉంటుంది, ఇది 68% , 61% టార్క్‌ను అందిస్తుంది. దీని ప్రారంభ ధర రూ.7.93 లక్షలు (ఎక్స్-షోరూమ్).

### కవాసకి ఎలిమినేటర్

కవాసకి ఎలిమినేటర్ 451%, లిక్విడ్-కూల్డ్ ఇంజిన్‌తో పనిచేస్తుంది, ఇది 5.62 లక్షలు (ఎక్స్-షోరూమ్) బయటకు నెట్టగలదు. కవాసకి ప్రస్తుతం జూన్ 2025లో ఎలిమినేటర్‌పై రూ.20,000 వరకు తగ్గింపును అందిస్తోంది.


# భూమికి 400 అడుగుల ఎత్తులో విజయ్ మాల్యా ఇల్లు.. హౌస్ ఖరీదు ఎంతో తెలుసా?














దేశంలోని అతిపెద్ద వ్యాపారవేత్తలు చాలా మంది ఈ విలాసవంతమైన టవర్‌లో నివసిస్తున్నారు. ఇన్ఫోసిస్ వ్యవస్థాపకుడు నారాయణ మూర్తి, రచయిత్రి సుధా మూర్తి, జెరోధర్ నిఖిల్ కామత్, బయోకాన్ కిరణ్ మజుందర్ షా వంటి వ్యవస్థాపకులు ఇక్కడ ఫ్లాట్‌లను కొనుగోలు.. బెంగళూరులోని యుబి సిటీలో ఉన్న కింగ్‌ఫిషర్ టవర్‌లోని 34వ అంతస్తులో ఉన్న రెండంతస్తుల పెంట్‌హౌస్ బహుశా చాలా మంది ఊహలకు అందనిది. ఈ బంగ్లా భూమి నుండి 400 అడుగుల ఎత్తులో ఉంది. ఈ స్కై-విల్లాలో స్విమ్మింగ్ పూల్, ప్రైవేట్ హెలిప్యాడ్, 360-డిగ్రీల కోణంలో చూడవచ్చు. అలాగే అనేక అత్యాధునిక సౌకర్యాలు ఉన్నాయి. ఈ విల్లా విజయ్ మాల్యాకు చెందినది. బెంగళూరులోని యుబి సిటీలో ఉన్న కింగ్‌ఫిషర్ టవర్‌లోని 34వ అంతస్తులో ఉన్న రెండంతస్తుల పెంట్‌హౌస్ బహుశా చాలా మంది ఊహలకు అందనిది. ఈ బంగ్లా భూమి నుండి 400 అడుగుల ఎత్తులో ఉంది. ఈ స్కై-విల్లాలో స్విమ్మింగ్ పూల్, ప్రైవేట్ హెలిప్యాడ్, 360-డిగ్రీల కోణంలో చూడవచ్చు. అలాగే అనేక అత్యాధునిక సౌకర్యాలు ఉన్నాయి. ఈ విల్లా విజయ్ మాల్యాకు చెందినది.


కింగ్‌ఫిషర్ టవర్ 4.5 ఎకరాల విస్తీర్ణంలో ఉంది. మొత్తం 33 అంతస్తులు, 81 అపార్ట్‌మెంట్‌లను కలిగి ఉంది. మాలియా పై అంతస్తులో తెల్లటి పెంట్‌హౌస్‌ను నిర్మించింది. ఆ బంగ్లా దాదాపు 40,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉంది. కానీ అతను ఈ ఇంట్లో ఒక్కరోజు కూడా ఉండలేకపోయాడు. కింగ్‌ఫిషర్ టవర్ 4.5 ఎకరాల విస్తీర్ణంలో ఉంది. మొత్తం 33 అంతస్తులు, 81 అపార్ట్‌మెంట్‌లను కలిగి ఉంది. మాలియా పై అంతస్తులో తెల్లటి పెంట్‌హౌస్‌ను నిర్మించింది. ఆ బంగ్లా దాదాపు 40,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉంది. మాలియా దానిని తన ఇష్టానుసారం నిర్మించుకుంది.కానీ అతను ఈ ఇంట్లో ఒక్కరోజు కూడా ఉండలేకపోయాడు.

విజయ్ మాల్యా ఎన్నో కలలతో ఈ బంగ్లాను నిర్మించుకున్నాడు. ఈ బంగ్లాను నిర్మించిన ప్రెస్టీజ్ ఎస్టేట్స్ ప్రాజెక్ట్స్ సంస్థ చైర్మన్ ఇర్ఫాన్ రజాక్ ప్రకారం.. 33 అంతస్తుల భవనం పైన ఇంత పెద్ద పెంట్ హౌస్ నిర్మించడం ఒక సవాలు. విజయ్ మాల్యా ఎన్నో కలలతో ఈ బంగ్లాను నిర్మించుకున్నాడు. ఈ బంగ్లాను నిర్మించిన ప్రెస్టీజ్ ఎస్టేట్స్ ప్రాజెక్ట్స్ సంస్థ చైర్మన్ ఇర్ఫాన్ రజాక్ ప్రకారం.. 33 అంతస్తుల భవనం పైన ఇంత పెద్ద పెంట్ హౌస్ నిర్మించడం ఒక సవాలు.

దేశంలోని అతిపెద్ద వ్యాపారవేత్తలు చాలా మంది ఈ విలాసవంతమైన టవర్‌లో నివసిస్తున్నారు. ఇన్ఫోసిస్ వ్యవస్థాపకుడు నారాయణ మూర్తి, రచయిత్రి సుధా మూర్తి, జెరోధర్ నిఖిల్ కామత్, బయోకాన్ కిరణ్ మజుందర్ షా వంటి వ్యవస్థాపకులు ఇక్కడ ఫ్లాట్‌లను కొనుగోలు చేశారు. ప్రతి అపార్ట్‌మెంట్ సుమారు 8000 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉంది. కనీస ధర రూ. 20 కోట్లు. దేశంలోని అతిపెద్ద వ్యాపారవేత్తలు చాలా మందిఇన్ఫోసిస్ వ్యవస్థాపకుడు నారాయణ మూర్తి, రచయిత్రి సుధా మూర్తి, జెరోధర్ నిఖిల్ కామత్, బయోకాన్ కిరణ్ మజుందర్ షా వంటి వ్యవస్థాపకులు ఇక్కడ ఫ్లాట్‌లను కొనుగోలు చేశారు. ప్రతి అపార్ట్‌మెంట్ సుమారు 8000 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉంది. కనీస ధర రూ. 20 కోట్లు.

ఈ పెంట్ హౌస్ ఖరీదు దాదాపు 20 మిలియన్లు (లేదా దాదాపు రూ.170 కోట్లు ఉంటుందని అంచనా). కానీ విజయ్ మాల్యాకు అక్కడ ఒక్కరోజు కూడా ఉండే అవకాశం రాలేదు. కోట్లాది రూపాయల కుంభకోణంలో చిక్కుకున్న విజయ్ మాల్యా లండన్ పారిపోయాడు. అతను తన కొడుకు, కోడలితో కలిసి అక్కడే నివసిస్తున్నాడు. ఈ పెంట్ హౌస్ ఖరీదు దాదాపు %వి%20 మిలియన్లు (లేదా దాదాపు రూ.170 కోట్లు ఉంటుందని అంచనా). కానీ విజయ్ మాల్యాకు అక్కడ ఒక్కరోజు కూడా ఉండే అవకాశం రాలేదు. కోట్లాది రూపాయల కుంభకోణంలో చిక్కుకున్న విజయ్ మాల్యా లండన్ పారిపోయాడు. అతను తన కొడుకు, కోడలితో కలిసి అక్కడే నివసిస్తున్నాడు.

## పైసా పెట్టుబడి అక్కర్లేకుండానే నెలకు రూ.1 లక్ష సంపాదించే మార్గం! ఎలాగో ఇప్పుడో తెలుసుకోండి..




ఖాళీ స్థలం లేదా ఇంటి పైకప్పును మొబైల్ టవర్లకు లీజుకు ఇవ్వడం ద్వారా నెలకు లక్ష రూపాయలు సంపాదించుకోవచ్చు. 2000 చదరపు అడుగుల స్థలం లేదా 500 చదరపు అడుగుల ఇంటి పైకప్పు సరిపోతుంది. జీటీఎల్, ఇండస్ టవర్స్ వంటి కంపెనీలను సంప్రదించి, టవర్ ఏర్పాటుకు కావాల్సిన నిబంధనలను తెలుసుకోవచ్చు. చాలా మందికి బిజినెస్ చేయాలనే ఆలోచన ఉంటుంది. కానీ, వందలో 90 మందికి ఉండే సమస్య పెట్టుబడి. మంచి ప్లాన్, మంచి ఐడియా, బిజినెస్ చేయగల నైపుణ్యం ఉన్నప్పటికీ.. పెట్టుబడికి డబ్బులు లేక వెనకడుగు వేస్తుంటారు. అయితే.. అలాంటి వారికి ఒక అదిరిపోయే విషయం. అదేంటంటే.. పైసా పెట్టుబడి లేకుండా నెలకు లక్ష రూపాయాలు ఇంట్లో కూర్చొని సంపాదించుకోవచ్చు. అయితే అందుకోసం.. మీకు కొంత ఖాళీ స్థలం ఉండాలి. అది కూడా ఎకరాకలకు ఎకరాలు కాదు.. జస్ట్ 2000 చదరపు అడుగులు ఉంటే చాలు. భూమి లేకపోయినా.. ఇంటిపైన 500 చదరపు అడుగులు ఉన్నా సరిపోతుంది. ఏం లేదంటి.. మొబైల్ టవర్ల ఏర్పాటుకు మీ స్థలాన్ని, ఇంటిపై భాగాన్ని లీజ్‌కు ఇచ్చి.. నెలా నెలా డబ్బు సంపాదించుకోవచ్చు. అందుకోసం నేరుగా ఈ టవర్లు ఏర్పాటు చేసే కంపెనీలను మనం సంప్రదించవచ్చు. మొబైల్ టవర్లు ఇన్‌స్టాల్ చేసి నిర్వహణ బాధ్యతలు చూసే కంపెనీలు జీటీఎల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్, ఇండస్ టవర్స్, మహానగర్ టెలిఫోన్ నిగమ్ లిమిటెడ్, హెచ్‌ఎఫ్‌సీఎల్, టాటా కమ్యూనికేషన్స్, టాటా టెలిసర్వీసెస్, తేజస్ వంటి కంపెనీలను సంప్రదిస్తే వాళ్లే టవర్ ఏర్పాటు చేసి.. నెలకు ఇంత రెంట్ మనకు చెల్లిస్తారు. జియో, ఎయిర్‌టెల్ సహా ఇతర కంపెనీలు కూడా సొంతంగా టవర్లు ఏర్పాటు చేస్తున్నాయి. మొబైల్ టవర్ ఏర్పాటు ఏం కావాలంటే..? టవర్ ఏర్పాటుకు కనీసం 2000 చదరపు అడుగుల స్థలం ఉండాలి. బిల్డింగ్ పైన అయితే 500 చదరపు అడుగులు ఉండాలి. ఖాళీ స్థలంపై ఎలాంటి లోన్ ఉండొద్దు. బిల్డింగ్ పైభాగంలో టవర్ ఏర్పాటు చేయాలనుకుంటే స్ట్రక్చరల్ సేఫ్టీ సర్టిఫికెట్ ఉండాలి. ఆసుపత్రులు, పాఠశాలలు పక్కన ఉండకూడదు. వాటికి 100 మీటర్ల దూరంలో ఉంటేనే అనుమతిస్తారు. టవర్ ఇన్‌స్టాలేషన్ కంపెనీలను సంప్రదించి టవర్లను మీ స్థలంలో ఇన్‌స్టాల్ చేసేందుకు ఆహ్వానించవచ్చు. ఆన్‌లైన్ ద్వారానూ సంప్రదించవచ్చు. కొన్నిసార్లు తమ సేవలను విస్తరించే క్రమంలో టెలికాం సర్వీస్ ప్రొవైడర్లే మిమ్మల్నే సంప్రదించవచ్చు. ఇన్‌స్టాలేషన్‌కు ముందే మీ స్థలం రేడియో ఫ్రీక్వెన్సీకి అనుకూలమా లేదో చూస్తారు

# ఎంఎస్‌ఎంఈలకు మరింత చేయూత



సూక్ష్మ, చిన్న, మధ్య తరహా సంస్థల (ఎంఎస్‌ఎంఈ) ఎగుమతులకు మరింత చేయూత ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. ఈ సంస్థలు ఏదైనా కొత్త దేశం లేదా కొత్త ఎగుమతిదారులకు తమ... ఈయూతో త్వరలోనే ఎఫ్‌టీఏ : కేంద్ర మంత్రి పీయూష్ గోయెల్ బెర్న్ (స్విట్జర్లాండ్): సూక్ష్మ, చిన్న, మధ్య తరహా సంస్థల (ఎంఎస్‌ఎంఈ) ఎగుమతులకు మరింత చేయూత ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. ఈ సంస్థలు ఏదైనా కొత్త దేశం లేదా కొత్త ఎగుమతిదారులకు తమ ఉత్పత్తులు ఎగుమతి చేయాలంటే అందుకు అయ్యే పూర్తి రిజిస్ట్రేషన్ చార్జీలు భరించాలని యోచిస్తోంది. ప్రస్తుతం స్విట్జర్లాండ్ పర్యటలో ఉన్న కేంద్ర పరిశ్రమలు, వాణిజ్య శాఖల మంత్రి పీయూష్ గోయెల్ ఈ విషయం వెల్లడించారు. ఇందుకోసం ప్రత్యేక పథకాన్ని తీసుకువస్తామన్నారు. ఈ పథకం ఎగుమతుల ప్రోత్సాహక మిషన్ (ఈపీఎం)లో భాగంగా ఉంటుందన్నారు. ఎగుమతుల రంగంలో ఉన్న దేశీయ కంపెనీలు విలువ జోడింపు, తమ బ్రాండ్ల ప్రచారంపై దృష్టి పెట్టాలని గోయెల్ కోరారు. ఈయూతో వాణిజ్య ఒప్పందం: స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం (ఎఫ్‌టీఏ) కోసం యూరోపియన్ యూనియన్ దేశాలతో జరుగుతున్న చర్చలు ఏడాది లేదా ఏడాదిన్నరలో ఒక కొలిక్కి వచ్చే అవకాశం ఉందని గోయెల్ తెలిపారు. ఈ ఒప్పందం అమల్లోకి వస్తే భారత-ఈయూ వాణిజ్యం ఆటుపోట్లు లేకుండా స్థిరంగా వృద్ధి సాధిస్తుందన్నారు. బ్రిటన్, యూఏఈలతో కుదుర్చుకున్న తరహాలోనే ఇతర దేశాలతోనూ ఎఫ్‌టీఏలు కుదుర్చుకునేందుకు చర్చలు జరుపుతున్నట్టు వెల్లడించారు. భారత్‌లో పెద్దఎత్తున పెట్టుబడులు పెట్టేందుకు స్విట్జర్లాండ్ కంపెనీలు ముందుకు రావాలని కోరారు. ఇందుకోసం ప్రత్యేక పారిశ్రామిక క్లస్టర్లు ఏర్పాటు చేసేందుకూ సిద్దంగా ఉన్నట్టు తెలిపారు.ఎంఎస్‌ఎంఈలకు మరింత చేయూత


# మార్కెట్లో లాభాల స్వీకరణ



దేశీయ స్టాక్ మార్కెట్లో నాలుగు రోజుల వరుస ర్యాలీకి అడ్డుకట్ట పడింది. మదుపరులు బ్యాంకింగ్, ఇంధన రంగ షేర్లలో లాభాల స్వీకరణకు మొగ్గుచూపడంతో ప్రామాణిక సూచీలు మిశ్రమంగా ముగిశాయి. మంగళవారం లాభాల్లో ప్రారంభమైన సెన్సెక్స్.. ఉదయంసెషన్‌లో 235 పాయింట్ల వరకు ఎగబాకింది. అయితే, రిలయన్స్ ఇండస్ట్రీస్, హెచ్‌డీఎఫసీ బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్ వంటి దిగ్గజ షేర్లలో అమ్మకాల కారణంగా సూచీలపై ఒత్తిడి పెరిగింది. ఒక దశలో 205 పాయింట్ల వరకు క్షీణించిన సెన్సెక్స్.. ఐటీ షేర్లలో కొనుగోళ్లతో చివరికి 53.49 పాయింట్ల నష్టంతో 82,391.72 వద్ద ముగిసింది. నిఫ్టీ మా త్రం ఒక పాయింటు పెరిగి 25,104.25 వద్ద స్థిరపడింది. 13నెలల కనిష్ఠానికి ఈక్విటీ ఫండ్లలోకి పెట్టుబడులు గత నెలలో ఈక్విటీ మ్యూచువల్ ఫండ్లలోకి పెట్టుబడులు 13 నెలల కనిష్ఠ స్థాయి రూ.19,013 కోట్లకు తగ్గాయి. ఇన్వెస్టర్లు లాభాల స్వీకరణకు మొగ్గుచూపడంతో లార్జ్‌క్యాప్, మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ ఫండ్లలోకి పెట్టుబడుల ప్రవాహం తగ్గడం ఇందుకు ప్రధాన కారణం. అసోసియేషన్ ఆఫ్ మ్యూచువల్ ఫండ్స్ ఇన్ ఇండియా (యాంఫీ) డేటా ప్రకారం.. ఈక్విటీ ఫండ్లలోకి నిధులు తగ్గడం వరుసగా ఇది ఐదో నెల. అంతేకాదు, ఈ ఏప్రిల్‌లో వచ్చిన రూ.24,269 కోట్ల పెట్టుబడులతో పోలిస్తే గత నెలలో 22 శాతం తగ్గుదల నమోదైంది.

## చాట్‌జీపీటీ సేవల్లో అంతరాయం..

## సోషల్ మీడియా ద్వారా యూజర్లు ఫిర్యాదు




ఓపెన్ ఏఐకి చెందిన చాట్‌బాట్ చాట్‌జీపీటీ సేవల్లో అంతరాయం ఏర్పడింది. ఫలితంగా భారత్ సహా ప్రపంచ వ్యాప్తంగా ఉన్న లక్షలాది మంది యూజర్లు ఈ సమస్యను ఎదుర్కొన్నారు. దీనిపై యూజర్లు సోషల్ మీడియా ద్వారా ఫిర్యాదులు చేస్తున్నారు. డౌన్‌డిటెక్టర్ ప్రకారం.. స్థానిక కాలమానం ప్రకారం మంగళవారం మధ్యాహ్నం 12 గంటల సమయంలో సమస్య తలెత్తింది. మధ్యాహ్నం 3:15కి సమస్య గరిష్ఠ స్థాయికి చేరింది. మొబైల్ యాప్, వెబ్ రెండింటిలోనూ ఈ సమస్యను ఎదుర్కొన్నట్లు యూజర్లు ఫిర్యాదు చేస్తున్నారు. ఏదైనా ప్రశ్నలు వేయగా దాన్ని స్వీకరించేందుకు చాట్ జీపీటీ నిరాకరిస్తోందని, ప్రశ్న తీసుకున్నా త్వరగా స్పందించడం లేదని యూజర్లు పేర్కొంటున్నారు. అంతేకాదు లాగిన్, నెట్‌వర్క్ ఎర్రర్, యాప్ సంబంధిత ఇతర సమస్యలు కూడా ఎదుర్కొంటున్నట్లు ఫిర్యాదు చేస్తున్నారు. ఈ సమస్యపై ఇప్పటి వరకూ వెయ్యికి పైగా ఫిర్యాదులు వచ్చినట్లు డౌన్‌డిటెక్టర్ తెలిపింది. 'చాట్ జీపీటీ డౌన్' అంటూ యూజర్లు ఎక్స్‌లో పోస్టులు పెడుతున్నారు. దేశంలో 88శాతం మంది వెబ్ సైట్ ద్వారా చాట్ జీపీటీ వినియోగించే వాళ్లు ఫిర్యాదు చేయగా, 8 శాతం మంది మొబైల్ అప్లికేషన్ ఉపయోగించే యూజర్లు ఫిర్యాదు చేశారు. 2022 చివర్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ఆధారంగా పని చేసే చాట్‌జీపీటీని ఓపెన్ ఏఐ అందుబాటులోకి తెచ్చింది. ఈ చాట్‌బోట్ సాయంతో యూజర్లు తమకు అవసరమైన ఖచ్చితమైన సమాచారాన్ని సెకన్లలోనే అందుకోవచ్చు. ఎలాంటి క్లిష్ట ప్రశ్నకైన ఇది అలవోకగా సమాధానం చెబుతుండటంతో చాలా మంది దీన్ని వాడేందుకు మక్కువ చూపుతున్నారు.